
## సిల్వర్ జూబ్లీ వేడుకలకు ప్రజలు రచయితలు మేధావులు కార్యకర్తలు రావాలి..



9లో.. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 24, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


# జిల్లాలో సగానికి పైగా కాని రుణమాఫీ



2 లో..

- రుణమాఫీ చేశామంటున్న అధికార పార్టీ
- అధికార పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్న రైతన్నలు
- రైతన్నల ఎదురుచూపులు ఎప్పటి వరకు
- రైతులకు ఇచ్చిన హామిలు గాలికొదిలేసినట్టేనా..?

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామనే ప్రధాన ఎజెండాతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15నెలలు పాలన కాలం ముగిసినా ఇప్పటి వరకు రైతు రుణమాఫీ పూర్తికాలేదు. మరోవైపు అధికార పార్టీ నాయకులు రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా సంబందిత మంత్రి రైతురుణమాఫీ మొత్తం పూర్తి అయిందని చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వివిధ మండలాలు, గ్రామాల్లో రుణాలు తీసుకున్న రైతులు వారికి నాలుగు దఫాలుగా రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చి కేవలం సగానికి మాత్రమే పరిమిమైంది. రైతు రుణమాఫీ లక్షలోపు తీసుకున్న వారికి కూడా మాఫీ కాకపోవడం గమనార్హం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఇచ్చిన హామిలను పూర్తిస్థాయిలో అమలు చేశారని కాంగ్రెస్ పార్టీ మాత్రం అందుకు భిన్నంగా కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ద్వజమెత్తుతున్నారు.



2 లో..

# పుష్కర పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి..

- క్యాజువల్‌గా తీసుకోకుండా సీరియస్‌గా తీసుకుని పనులను పూర్తి చేయాలి..
- అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్
- పుష్కర పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలన..
- కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో శాఖల వారిగా సమీక్షా...

**కాళేశ్వరం, ప్రభాతవార్త**

పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్ గా తీసుకోవద్దని, సీరియస్‌గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పనులను క్యాజువల్‌గా తీసుకోవద్దని సీరియస్‌గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ..
















# జిల్లాలో సగానికి పైగా కాని రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి

గత ఎన్నికల ముందు నాటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పడంతో అనేకమంది రైతులు రుణాలు తీసుకోవడం జరిగింది. తీరా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రుణమాఫీ చేయకపోవడంతో తీవ్ర అప్పుల ఊబిలో కురుకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతురుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**జిల్లాలోని వివిధ మండలాల్లో రుణమాఫీ వివరాలు:**

1.గూడూరు మండలంలో 7వేల మంది రైతులు రుణాలు తీసుకోగా అందులో 4334మంది రైతులకు రుణమాఫీ జరుగగా ఇంకా 2666మందికి రుణమాఫీ జరుగాల్సి ఉంది.

2.మరిపెడ మండలంలో 6140మంది రైతులు రుణాలు తీసుకోగా 5820రైతులకు రుణమాఫీ జరుగగా ఇంకా 320మందికి రుణమాఫీ జరుగాల్సి ఉంది.

3.నర్సింహులపేట మండలంలో 7800మంది రైతులు రుణాలు తీసుకోగా 3394మందికి రుణమాఫీ జరుగగా 4406మందికి రుణమాఫీ జరుగాల్సి ఉంది.

4.గార్ల మండలంలో 3800మంది రైతులు రుణాలు తీసుకోగా 3060రుణాలు మాఫీ కాగా 740మందికి రుణమాఫీ జరుగాల్సి ఉంది.

5.ఇనుగుర్తి మండలంలో 1449రైతులు రుణాలు తీసుకోగా 696మందికి రుణాలు మాఫీ కాగా ఇంకా 753మంది రైతులకు మాఫీ కావాల్సి ఉంది.

6.చిన్నగూడూరులో 4631మంది రైతులు రుణాలు తీసుకోగా 2072రుణాలు మాఫీ కాగా 2559మందికి మాఫీ కావాల్సి ఉంది.

7.బయ్యారంలో 12వేల మందిలో 4316మందికి రుణమాఫీ జరుగగా 7684మందికి రుణమాఫీ జరుగాల్సి ఉంది.

8.నెల్లికుదురు మండలంలో 6100మందిలో 928కి రుణమాఫీ జరుగగా 5172మందికి మాఫీ కావాల్సి ఉంది.

9.కొత్తగూడ మండలంలో 648మందికి గాను 558మందికి రుణమాఫీ కాగా ఇంకా 90మంది రైతులకు రుణమాఫీ జరుగాల్సి ఉంది.

10.తొర్రూరు మండలంలో 9149మంది రైతులకు గాను 5172మందికి రైతు రుణమాఫీ కాగా 3977మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది.

11.మహబూబాబాద్ మండలంలో 8000మందికి గాను 6000వేల మందికి రుణమాఫీ జరుగగా ఇంకా 2వేల మందికి మాఫీ కావాల్సి ఉంది.

12.కేసముద్రం మండలంలో 12352మందికి గాను 5069మందికి రుణమాఫీ కాగా ఇంకా 7083మంది రైతులకు రుణమాఫీ జరుగాల్సి ఉంది.

13.కురవి మండలంలో 14835మంది రైతులకు గాను 5081రైతులకు రుణమాఫీ కాగా ఇంకా 9754మంది రైతులకు రుణమాఫీ జరుగాల్సి ఉంది.

14.దంతాలపల్లి మండలంలో 7435మంది రైతులకు గాను 2961మందికి రుణమాఫీ కాగా ఇంకా 4474మంది రైతులకు రుణమాఫీ జరుగాల్సి ఉంది.

15.డోర్నకల్ మండలంలో 12111మంది రైతులకు గాను 4648మంది రైతులకు మాఫీ కాగా ఇంకా 7463మంది రైతులకు మాఫీ కావాల్సి ఉంది.

16.సీరోలు మండలంలో 7550మంది రైతులకు గాను 2895మందికి మాఫీ కాగా ఇంకా 4655మంది రైతులకు మాఫీ కావాల్సి ఉంది.

17.గంగారం మండలంలో 1117మందికి గాను 422మందికి మాఫీ కాగా 695మంది రైతులకు మాఫీ కావాల్సి ఉంది.

18.పెద్దవంగర మండలంలో 7117మంది రైతులకు గాను 3063మందికి రుణమాఫీ కాగా ఇంకా 4054మంది రైతులకు రుణమాఫీ జరుగాల్సి ఉంది.

# యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను శిక్షించాలి

**ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి.**

పరకాల ఏప్రిల్ 23 (ప్రభాత వార్త)

జమ్ము కాశ్మీర్ పహల్గం లో అమర్నాథ్ యాత్రికులపై దాడి చేసి చంపి, గాయపరిచిన ఉగ్రవాదులను శిక్షి ంచాలని బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధంతోపాటు యాత్రికుల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు,, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ ఐకమత్యాన్ని చూసి జీవించుకోలేక ఉగ్రవాదులు దాడులకు తెగ పడుతున్నారని వీరిని ఉపేక్షి ంచకుండా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఒక భారతదేశం నుండి కాకుండా ప్రపంచ నాలుగు మూలల నుండి అమర్నాథ్ యాత్రకు వచ్చిన భక్తులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇతర దేశాల్లో దాడి చేస్తే భారతదేశంలోని కొంతమంది నిరసన చేస్తారని, మన దేశ పౌరులపై ఉగ్రవాదులు దాడి చేస్తే ఇప్పటివరకు ఎవరు కూడా ఖండించకపోవడం బాధాకరమని అన్నారు. ఉగ్రవాదుల్ని బిజెపి ప్రభుత్వం ఏరి వేస్తుందని, యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదుల్ని నరేంద్ర మోడీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని గుర్తు చేశారు. భారతదేశ ఐకమత్యాన్ని కాపాడేందుకు నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అప్పుడప్పుడు ఇలాంటి ఉగ్ర మూకలు హిందువులపై దాడి చేస్తున్నారని ఇలాంటి వారిని ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. యాత్రికుల ఆత్మ శాంతించాలని కోరుతూ పరకాల పట్టణంలో కొవ్వొత్తుల నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహి జయంతి లాల్, మాజీ కౌన్సిలర్ కొలను పాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, రూరల్ మండల అధ్యక్షుడు కాసాగాని రాజ్ కుమార్, నడి కూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, నాయకులు, చందుపట్ల రాజేందర్ రెడ్డి, వెలిశెట్టి శారద, మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు, ఎర్రం రామన్న,, మార్త బిక్షపతి, బండి రవి, దార్న నారాయణదాసు, కుక్కల విజయకుమార్ ,పాలకుర్తి తిరుపతి, కానుగుల గోపీనాథ్, మారేడు గుండ్ల భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, కుంట మల్ల గణేష్, ముత్యాల దేవేందర్, గాజుల రంజిత్, పైండ్ల రంజిత్, రంగా నరేష్ బీరం రాజిరెడ్డి, మరాటి నరసింహారావు, కందుకూరి గిరి ప్రసాద్ , మధుకర్, రామకృష్ణ, కామ సతీష్, తాడిశెట్టి సారంగపాణి, గునిగంటి రఘుపతి, ఉడుత చిరంజీవి, ఆకుల రాంబాబు ఆకుల రాజేందర్, ఆర్పి సంగీత, పల్లవైన భద్రయ్య,బిజెపి బూత్ అధ్యక్షులు రూరల్ మండల, నడి కూడ మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# పుష్కర పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి..

మొదటిపేజీ తరువాయి

ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లును ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హూర్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఒ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులతో కలసి విఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు, 100 గదుల సత్రం పనులు పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా చేపట్టిన పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు పనులలో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల ప్రగతి, పనులు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తున్నదని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్లు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫార్మ్స్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించి నిరంతరం పనులను పర్యవేక్షణ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 10వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయుటకు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో




విజయవంతం చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్స్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12వ తేది వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్ళడానికి అనువుగా అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి అనువుగా అనువుగా క్యయర్ మాట్ ఏర్పాటు చేయుటలో అవగాహన లేకుండా ఎందుకు చెప్తున్నారని పీఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోతిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసి పూడ్చాలని సూచించారు. విఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద సూచన చేసిన ప్రకారం మొక్కలు నాటాలని మే10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే తెలియజేయాలని, చెప్పకుండా మీలోనే దాచుకుంటే ఎలా చెప్పండి..సమస్య అలానే ఉంటుందని...భక్తులు ఇబ్బందులు పడతారని, అందుకే సీరియస్‌గా తీసుకోవాలని వారు సూచించారు.

# ముంచుకొస్తున్న స్థానిక రణబేరి

**రచ్చబండల వద్ద చర్చలు**

**విశ్వసనీయత పెంచుకుంటున్న కాంగ్రెస్**

**ఆదరణకు దూరమవుతున్న బీఆర్ఎస్**

**కాంగ్రెస్ హామీలు కూల్ గా అవసరాన్ని బట్టి ప్రజల్లోకి**

(పరకాల ప్రభాత వార్త)

కాంగ్రెస్ పార్టీ పథకాలపై ప్రజల్లో మార్పులు, ఒక పక్క బీఆర్ఎస్ మరో పక్క కాంగ్రెస్ పోటా పోటీన సోషల్ మీడియాలో ప్రచారాలు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఏర్పడిన నాటి నుండి ఎన్నికలలో ఇచ్చిన ప్రధాన హామీలను ఒక వైపు కూల్ గా ఒక్కొక్కటి తమకు సాధ్యమైన రీతిలో ప్రజలకు మేలు జరిగే పథకాలైన సబ్సిడీపై గ్యాస్, ఉచిత కరెంటు, ఉచిత బస్సు, రెండు లక్షల రుణమాఫీ విడతల వారీగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్తుంది. ఈ మధ్యనే సన్న బియ్యం పంపిణీ, 42శాతం బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ వీటిని సుధీర్ఘకాలం నుండి పెండింగ్ లో ఉన్న పథకాలను దాదాపు తనకు అనువైన ప్రజలకు మేలైనవి ప్రవేశపెడుతూ, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసింది అనడంలో అతిశయోక్తి లేదు. దాంట్లో భాగంగానే సన్న బియ్యం పథకం ప్రజల గుండెలలో ఆదర్శం ఆనందం నింపడమే కూడ ప్రజలు తెలుపుతున్నారు. ఈ పథకాలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్న తరుణంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ యంత్రాగంతో పాటు గ్రామీణ స్థాయి క్యాడర్ లలో, లోలోన ఆందోళనలకు లోను అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టిన ప్రజలకు అవసరమైన పథకాలు వాడుకలోకి తీసుకొని వెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైపు అలాగే ప్రజలలో వ్యతిరేకాన్ని నింపేందుకు ప్రయత్నిస్తున్న టిఆర్ఎస్ నాయకులకు ప్రజల నుండి ఎలాంటి విమర్శలు వ్యక్తం అవుతలేవని బిఆర్ఎస్ నాయకులు మీమాంసలో పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా ప్రజలకు చేరవుతున్న తరుణంలో కాంగ్రెస్ క్యాడర్ లో నూతన ఉత్సాహం రోజురోజుకు పెరుగుతుందని చెప్పవచ్చు. గ్రామీణ స్థాయిలో కొంత మంది నాయకులు ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో జరిపే విధంగా ఆలోచనలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గ్రామాలలో రచ్చబండ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పడిన నాడులో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారాలు చేసిన ఈ మధ్య ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల గ్రామీణ స్థాయి ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి సానుకూలతను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా స్థానిక ఎన్నికలలో ప్రజలు 100కు 70శాతం ఓట్లను కాంగ్రెస్ రాబట్టుకున్న, 30 శాతం ఓట్లతో బిఆర్ఎస్ క్యాడర్ ప్రజలలో లబ్దిపొందేలా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో పూర్తిస్థాయి మెజార్టీ ఓట్లను ఏ పార్టీ సఫలీకృతం ఎంత మాత్రం చెప్పలేము అని కొంత మంది నాయకులు తమ అంతర్గత విశ్వసనీయతను వ్యక్తం చేస్తున్నారు.

## హిందువులపై దాడికి నిరసన ర్యాలీ

**భీముదేవరపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త;**

కాశ్మీర్లో హిందువులపై జరిగిన దాడికి నిరసనగా బిజెపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. బుధవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజీ



శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించిఉగ్రవాద దిష్టిబొమ్మ తగలబెట్టిన అనంతరంబిజెపి నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్లో హిందువుల పై జరిగిన ఉగ్రవాద దాడి ఖండిస్తూ మృతి చెందిన హిందువులకు ఆత్మ శాంతి చేకూరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ఊస కోయిల కిషన్ మూల రాము బిక్షపతి గుండెలు శ్రీధర్ దొంగల వేణు మేకల రాజు సిద్ధమల్ల రమేష్ పృథ్వీరాజ్ సంచు రాంబాబు కంకర సాధారణంగా దుర్గా సింగ్ కరుణాకర్ నారాయణ దొంగల రాణా ప్రతాప్ రమేష్ మల్లారెడ్డి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## హసన్ పర్తి లో క్యాండిల్ ర్యాలీ

**హసన్ పర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త.**

జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడిలో 27 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రంగా స్పందించిన భారతీయ జనతా పార్టీ, కార్యకర్తలు 66వ డివిజన్ హసన్ పర్తి లో క్యాండిల్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్లో జరిగిన దాడిని ఉగ్రదాడి గా వారు అభివర్ణించారు. ఈ దాడి మన దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడి. మనం జాతీయ ఐక్యతతో, శాంతియుతంగా, దేశభక్తితో వారి స్ఫూర్తిని నిలుపుకోవాలి. ఉగ్రవాదాన్ని తుదముట్టించే శక్తి మన ప్రజల ఐక్యతలో ఉంది అన్నారు. భాజపా మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, పలువురు పార్టీ నాయకులు, మండల కార్యకర్తలు, మహిళా మోర్చా, యువమోర్చా సభ్యులు, పాల్గొన్నారు.



## నిష్పక్షపాత పరిశోధన జరగాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

కాకతీయవిశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో బుధవారం వారంరోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడవ రోజు జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్థిక శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్. ఏ.సదానందం పరిశోధన పద్ధతులు స్టాటిస్టికల్



మెథడ్స్ అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు తమ పరిశోధనలు నిస్పాక్షికంగా జరగపాలని వాస్తవ పరిస్థితుల్ని తమ పరిశోధనలో వెల్లడించాలని విషయ ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా.ఆకుతోట శ్రీనివాసులు మాట్లాడుతూ విజ్ఞానం మొదట్లో ఒకటిగానే ఉండేదని అధ్యయన సౌలభ్యం కోసం మూడు రకాలుగా విభజించారని అవే జీవ, భౌతిక, సామాజిక శాస్త్రాలని మరియు సమాజ ప్రగతికి సామాజిక శాస్త్రాల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. చీకటి శ్రీను, డా.బుర్రి ఉమాశంకర్, డా. ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ ల క్రమబద్ధీకరణ నాయబద్ధమైంది

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

గత కొన్ని సంవత్సరాల నుండి యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ న్యాయ సమ్మతమే అని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి వులా ఖాద్రి, పొలిటికల్ సైన్స్ హెడ్ డా. సంకినేనివెంకన్న, ఖమ్మం పి.జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ అన్నారు. బుధవారం కేయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె ఐదవ రోజుకి చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీలలో యేండ్లు తరబడి పనిచేస్తూ న్యాక్ గ్రేడ్ సాధించడంలో కాంట్రాక్టు అధ్యాపకలే కీలకంగా పనిచేస్తున్నారని, వేలాది మంది విద్యార్థుల ను తీర్చిదిద్ది నా వారు రెగ్యులరైజేషన్ కు పనికిరారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తక్షణమే యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులతో మాట్లాడి పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా సాయంత్రము కేయూ రెండవ గేటు దగ్గర కాంట్రాక్ట్ అసిస్టెంట్ చెవిలో పువ్వులు పెట్టుకొని మోకాళ్ళ మీద కూర్చుని కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో హామీ బుట్ట దాఖలు అయినట్లేనా అంటూ తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీ కరుణాకర్ రావు, సాదు రాజేష్, శ్రీధర్ కుమార్ లొద్, జూల సత్య, ఆరూరి సూర్యం, సూర్యనారాయణ, శ్రీనువాస్, సిద్ధార్థ, వీణ, శ్రీదేవి, శ్రీలత, కవిత, సరిత, స్వప్న, కల్పన, వీణ, వాణిశ్రీ, శ్రీజ, దీప్తి తదితరులు పాల్గొన్నారు



## పార్ట్ టైం అధ్యాపకుల వినూత్న నిరసన

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

ఉద్యోగ భద్రత కల్పించాలని జీవో నెంబర్. 21 రద్దు చేయాలని వరుసగా మూడవరోజు పార్ట్ టైం అధ్యాపకులు కేయు పరిపాలనా భవనం ముందు తమ అత్యున్నత విద్యార్హత డాక్టరేట్ ని ప్రదర్శిస్తూ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ 15 నుండి 20 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాలలో బోధన చేయటానికి పనికి వచ్చిన మేము అవకాశాలుకి పనికిరామా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు. జీవో నెంబర్ 21 లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని అధ్యాపక నియామకాలలో పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయం అని అభిప్రాయపడినారు. విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపక నియామకాలలో ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ మాట్లాడుతూ బోధన అనుభవం అత్యున్నత విద్యార్హతలు ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతనే అధ్యాపక నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు తక్కువ వేతనాలతో పని చేయించుకుని శ్రమదోపిడికి గురిచేసిన ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ మోహన్, డాక్టర్ వినోద, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ చారి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ సుజాత, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ, డాక్టర్ వాణిదేవి, డాక్టర్ సరిత, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మోనిక, డాక్టర్ మాధవి, డాక్టర్ కవిత, డాక్టర్ కుమార్ స్వామి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సురేష్ డాక్టర్ ఫణి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శంకర్, డాక్టర్ వావిళ్ళ కుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రజనీకుమార్, డాక్టర్ సుమలత, డాక్టర్ వీణ, డాక్టర్ జాస్మిన్ డాక్టర్ స్వామి చరణ్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

## ఉగ్రవాదుల దాడులను అరికట్టాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

దేశంలో ఉగ్రవాదుల దాడులను అరికట్టాలని, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు వద్ద నిరసన వ్యక్తం చేయడం అనంతరం ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది.



ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్, పహల్గాంలో పచ్చటి మైదానంలో ఆహ్లాదము కోసం వెళ్లిన పర్యాటకులపై ఉగ్రవాదులు పాసవికంగా కాల్పులు జరపడంతో పాటు అమాయక ప్రజలను దారుణంగా చంపడం దారుణమని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు చేస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉగ్రవాదులను నిర్మూలించేందుకు పెద్ద నోట్లు రద్దు చేస్తున్నామని అదేవిధంగా కాశ్మీర్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడం కోసం 370 ఆర్టికల్ రద్దు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కాశ్మీర్లో ఉగ్రవాదం ఆగటం లేదని, అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పోవడంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కూడా విఫలమైందన్నారు. దీని ఫలితంగా అమాయక ప్రజలు ఉగ్రముకులకు దాడులకు బలై చనిపోతున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రముకలను త్వరితగతిన పట్టుకొని శిక్షించాలని, అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఉగ్రముకల దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బొక్క ప్రవర్ధన్, కందిక ధర్మ తేజ, డోనాల్డ్ దేవ్, ప్రతాప్ కుమార్, శేఖర్ ,విజయ్ వర్మ , అమర్నాథ్ , టి.రవితేజ బి. గణేష్ లు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**హసన్ పర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి లోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని ఫస్ట్ క్లాస్ కు వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, ప్రమోట్ పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి అందజేశాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకొని ప్రభుత్వపరంగా లెక్కించదగిన విద్యను ప్రారంభిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఆశీర్వదించాడు. అనంతరం కిండర్ గార్డెన్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వృత్యాలను పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి, ఎలుక రాజు సదానందం, గంజి బద్రీ నారాయణ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, కిండర్ గార్డెన్ ఉపాధ్యాయునిలు ప్రత్యూష, విజిత, లాస్య లతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# పోషకాహార లోప నిర్మూలనే అంగన్వాడి లక్ష్యం

**-మహాముత్తారం క్లస్టర్ సూపర్వైజర్ వీణ**

**-ప్రేమ్‌నగర్ అంగన్వాడీలో ఘనంగా పోషణ పక్వాడ వేడుకలు**

మహాముత్తారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



పోషకాహార లోపం నుంచి విముక్తులను చేయడమే అంగన్వాడి లక్ష్యంఅని మహాముత్తారం క్లస్టర్ సూపర్వైజర్ వీణ అన్నారు. మహా ముత్తారం మండలం ప్రేమ్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లబ్ధిదారులను ఉద్దేశించి మహాముత్తారం క్లస్టర్ సూపర్వైజర్ వీణ మాట్లాడుతూ..లబ్ధిదారుల తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం, తద్వారా చిన్నారులు కిశోర బాలికలు బాలింతల పోషకాహార లోపం నుంచి విముక్తులను చేసేందుకు పోషణ పక్వాడ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ప్రేమ్‌నగర్ అంగన్వాడి టీచర్ జాటోత్ చారణ్ బాయి మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనాలు తదితర ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. గర్భిణిగా ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ సక్రమంగా పుట్టడం, నార్మల్ డెలివరీ అవ్వడం, మంచి బరువుతో బిడ్డ ఆరోగ్యకరంగా ఉండే అవకాశాలు ఉంటాయని, గర్భిణీలు రక్తహీనత లేకుండా చూసే విధంగా అంగన్వా డీలలో ఆరోగ్యలక్ష్మి భోజనం అందిస్తున్నట్లు గుడ్డు, పాలు, ఆకుకూరలతో కూడిన భోజనం అందించడం ద్వారా రక్తహీనత లోపాన్ని లేకుండా చూడడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రేమనగర్ ఆరోగ్య కార్యకర్త సులోచన, ఆశ వర్కర్ గడ్డం సుజాత, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌ఫర్సన్ ప్రమీల, గర్భిణీలు జర్పుల ఉష, బాలింతలు జాటోత్ నిర్మల, సోనీ, లావణ్య, కృష్ణవేణి, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం

**ప్రారంభించిన చైర్మన్ ఇప్ప మొండయ్య**

మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతాడిచేర్ల ఆధ్వర్యంలో తాడిచేర్ల, పెద్దతుండ్ల, అడువలపల్లి , దుబ్బపేట గ్రామలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పి ఎ సి స్ ఛైర్మన్ఇప్ప మొండయ్య ప్రారంబించి మాట్లాడుతూ, రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వార కల్పిస్తుందని దీన్ని రైతులు వినియోగించుకోవాలి అని, ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్ధతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయటం జరుగతుంది అని సూచించారు, పి ఎ సి ఎస్ వైస్ ఛైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, డైరెక్టర్స్ వోన్న తిరుపతిరావు,తాజా మాజీ ఎంపీపీ చింతల పల్లి మలహార్ రావు ,తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ ,మండల నాయకులు బానోత్ కిషన్ ,కేసరపు చంద్రయ్య , పుప్పాల రాజు, మందల రాహుల్, ఆదువల శ్రీనివాస్, అదువల మహేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష,పృధ్వి, రైతులు, హమాలీలు మరియు పీ ఏ సీ స్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో వరంగల్ గోడపత్రిక ఆవిష్కరణ

**రజితోత్సవ మహాసభకు తరలిరండి**

**బిఆర్ఎస్ నాయకుల పిలుపు**

మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట,ఏడ్లపల్లి, మల్లారం, చిన్నతుండ్ల గ్రామాలలో బుధవారం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ఈ నెల 27న వరంగల్ లో జరగబోయే రజితోత్స వ మహాసభ పోస్టర్ లను బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరణ చేసి, పలు చోట్ల అంటించడం జరిగింది. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఊరు, వాడ భారీ సంఖ్యలో కదలివచ్చి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,బీఆర్ఎస్ మండల నాయకులు తాజోద్దిన్, యాదగిరి రావు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పానీయాల నివారణపై అవగాహన

మహదేవపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళాబృందం ఆధ్వర్యంలో మత్తు పానీయాల నివారణ. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సెగ్గం శిరీష, జాడి సుమలత, కాస స్వాతి, పులి రాధిక, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, గడ్డం నాగమణి, సోదారి సురేందర్, చిలుముల మధుబాబు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటిన ఎడ్లపల్లి మోడల్ కళాశాల

మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త





మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల తెలంగాణ మోడల్ కళాశాల మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో గత రికార్డును తిరగరాసి కొత్త చరిత్ర సృష్టించింది. కళాశాలలో మొదటి సంవత్సరం 48 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో 90!! ఉత్తీర్ణత నమోదయింది. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 61 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా60 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 98!! ఉత్తీర్ణత నమోదు చేసుకుంది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మేనం శ్రీజ 460/470 మరియు ఈగ శిరీష 453/470 మరియు బైపీసీ విభాగంలో యాదండ్ల శ్రీవిగ్న 415/440, సీ ఈ సి విభాగంలో తోట అలేఖ్య 453/500 ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో నూకల శ్వేత 932/1000, బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో జాగరి మధుమిత 919/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో అనుముల వైష్ణవి 960/1000 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో టాపర్లుగా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన బాలబాలికలను మరియు అధ్యాపక బృందాన్ని స్థానిక నాయకులు ,తల్లిదండ్రులు అభినందించారు.

## హనుమాన్ దేవాలయానికి మంత్రి శ్రీధర్‌బాబు విరాళం అందజేత

మహాముత్తారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మహాము త్తారం మండలంలోని గండిగా మారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయానికి ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు విరాళంగా 50వేల రూపాయలు అందజేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సదవలి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి, గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## శుభకార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి సమ్మయ్య

కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



కాటారం మండలంలో జరిగిన పలు వివాహ, శుభకార్యక్రమాల్లో కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య బుధవారం పాల్గొని ఆశీర్వదింపజేశారు. బిఎల్ఎన్ గార్డెన్‌లో జగదీశ్వర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో, కాటారంకు చెందిన సందీప్ కుమార్తె కర్ణవేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారని ఆశీర్వదింపజేసినట్లు తెలిపారు. అదేవిధంగా కాటారం గ్రామానికి చెందిన ఓలపు రాజబాపు కుమారుడి వివాహ కార్యక్రమంలో, ఇప్పలగూడెంకి చెందిన సోదారి సమ్మయ్య కుమారుడి వివాహ వేడుకల్లో, కొండా మల్లయ్య కుమార్తె వివాహ కార్యక్రమాలల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. భూపెల్లి రాజు, కొండగోర్ల రాంనా రాయణ, గడ్డం కొమురయ్య యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, వంశీ, గోమాస మధు, శ్రీకాంత్, రవి, చిరంజీవి, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బాలుడు మృతి

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని గేటుపల్లిలో బుదవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం భూక్య శివశంకర్(8) విశ్వనాథపురం గ్రామం గీసుగొండ మండలానికి చెందిన బాలుడు వేసవి సెలవుల కోసం తన సొంత గ్రామం నుండి గేటుపల్లిలో తన అమ్మమ్మ బాదవత్ గోజి ఇంటికి వచ్చి సాయంత్రం అందాజ 5:30 సమయంలో భూక్య శంకర్ అనునతని ఇంటి వద్ద అడుకుంటున్న సమయంలో అట్టి ఇంటి మెట్లకు ఉన్న ఇనుపరాడుకి కరెంటు సప్లై వచ్చి అట్టి ఇనుపరాడును ముట్టుకోగా ప్రమాదవవాత్తు కరెంటు షాక్‌త గిలి భూక్య శంకర్ అను బాలుడు మృతిచెందాడు. అట్టి విషయమై మృతుని తండ్రి అయిన భూక్య నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ధరణి కంటే మెరుగైన చట్టంభూ భారతి చట్టం

**రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం**

**భూ భారతిభూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్‌లైన్ మానిటరింగ్ ఉండాలి**

**రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాస్‌లు నిర్వహించాలి**

**రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనిచేయాలి:**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

*వర్ధన్నపేట, ఏప్రిల్ 23, ప్రభాత వార్త:*

భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట టౌన్ పరిధిలోని తితీళీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో బుధవారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అదనపు కలెక్టర్ సంధ్యా రాణిలతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్‌లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్‌కి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఓరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని 19 మంది కళ్యాణలక్ష్మి ౣ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.19 లక్షల 2 వేల 204 విలువ గల చెక్కులను కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా రూ.1 లక్ష విలువైన చెక్కులను కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, కుల్ల యాకాంతం, మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు, పాల్గొన్నారు.






## జిల్లాలోని వివిధ పాఠశాలలను విద్యాసంస్థలను సందర్శించిన ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఏ. మురళి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 23 :*

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ఐఏఎస్ ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి మరియు ప్రభుత్వ పింగిలి జూనియర్ కాలేజీ వడ్డేపల్లి, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వడ్డేపల్లి లను సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాఠశాల విద్యలో అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గుణాత్మక విద్య పెంపు కోసం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లిలో జరుగుతున్నటువంటి పేరెంట్ టీచర్స్ మీటింగులు ఆయన పాల్గొని తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాలను స్వీకరించారు.



విద్యావ్యవస్థను మెరుగు పరచడానికి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని తలి ్లదండ్రులను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాలను నిరభ్యంతరంగా చెప్పాలని తెలియజేశారు. పలువురు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధనకు మరియు క్రీడలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుకు ప్రభుత్వం కృషి చేయాలని వారికి తెలిపారు. అనంతరము ఎస్ ఏ 2 పరీక్ష పేపర్లను ఉపాధ్యాయుల నుండి తెప్పించుకొని ఎలా వాల్యూ చేశారో పరిశీలించారు. పాఠశాల లో ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి, జిల్లా గుణాత్మక విద్య సమన్వయకులు ఏ.శ్రీనివాస్, హనుమకొండ ఎం ఈ ఓ జీ. నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యా యులు, ఇతర సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బయట వడగాలి..ఇంట్లో ఉక్కపోత

**ఉక్కిరిబిక్కిరవుతున్న జనాలు**

**ఉదయం 9నుంచే భానుడి భగభ**

**అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలంటున్న వైద్యులు**

*(పరకాల ప్రభాత వార్త)*

బయట వడగాలి.. ఇంట్లో ఉక్కపోతఖి ఇదీ ప్రస్తుత పరిస్థితి, దీంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఎండలకు అత్యవసరమైతేనే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. భానుడు భగ్గుమంటున్నాడు. రెండు రోజుల నుంచి వడగాల్పులతో పాటు, 43 డిగ్రీలు, ఆపై ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాగల ఐదు రోజులు భానుడి ప్రతాపం మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఉదయం 11గంటల లోపే పనులు ముగించుకోవాలని సాధ్యమైనంత వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, తప్పని పరిస్థితిలో తలపాక, తాగునీరు తప్పకుండా వెంట ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మండే ఎండలు, వీచే వడగాల్పులను తట్టుకుని నిలబడేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహం, గుండె జబ్బుతో బాధపడేవారు, గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు ఎండలో వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. శరీరం ఎండ వేడిమికి తట్టుకోవడానికి సాధ్యమైనంతవరకు ఎక్కువగా తాగునీరును శరీరానికి అందించాలని, వీటితోపాటు పండ్లరసాలు, పెరుగు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మద్యం, వేపుడు పదార్థాలు, మాంసాహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ ఏదైనా అనారోగ్యంగా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, విరోచనాలు, కండ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. పాఠశాలకు సెలవు ఉండడంతో ఎండ వేడికి తట్టుకోవడంతో పాటు సరదా కోసం చెరువుల్లో, కుంటల్లో, కాలువలతో పాటు బావుల్లో విద్యార్థులు ఈతకు వెళ్లే అవకాశం ఉంది. ఈతరాక నీటమునిగి విద్యార్థులు మృత్యువాతపడిన ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.



## ప్రతి ఇంటి నుంచి ఒక్కరు వరంగల్ కు తరలిరండి

**మార్కెట్ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి**

*పరకాల ఏప్రిల్ 23 (ప్రభాత వార్త)*

ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పరకాల నుంచి వేలాదిగా తరలిరావాలని పరకాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను పండుగలా నిర్వహించనున్నట్టు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక చరిత్రలో నిచిపోయేలా కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, రైతు బంధు పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపురితమైన హామీతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ పూర్తికాలేదని, రైతుబంధు రాలేదని, కళ్యాణలక్ష్మి ౣ రూ.లక్ష, తులం బంగారంకు దిక్కులేదని, రూ.4 వేల పింఛన్ రాలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమి కబ్జా చేసేందుకు విద్యార్థుల పై లాఠీచార్జి చేశారని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజాసమస్యల పై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు.

## పింగిళి మహిళా కళాశాలను అభినందించిన విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 23 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళాకళాశాలను నేడు తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శించారుకళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.బి.చంద్రమోళి వారికి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. కళాశాలలోని వివిధ విభాగాలు, కంప్యూటర్ విభాగం తరగతి గదులు, బాటనీ, జువాలజీ, మైక్రో బయాలజీ మొదలైన సైన్సు ల్యాబ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం మొదలైనవి వారికి ప్రిన్సిపాల్ చూపించారు. కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఎనిమిది జాతీయ సదస్సులు నిర్వహించామనీ ప్రిన్సిపాల్ వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ కళాశాలోని సైన్స్ లాబ్లు , లైబ్రరీ, ఆడిటోరియం చాలా బాగున్నాయని ప్రశంసిస్తూ, కళాశాల పనితీరును మెచ్చుకుంటూ ప్రిన్సిపాల్ ను మరియు స్టాఫ్ ను అభినందించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , వివిధ అధికారులతోజరిగిన రివ్యూ సమావేశంలో కూడా కళాశాలోని వసతులు, లైబ్రరీ, ఆడిటోరియం గురించి ప్రస్తావించారు. పింగిళి కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాతీయ సదస్సు పరిశోధన పత్రాల యూజీసీ కేర్ జర్నల్ ను ఆకునూరి మురళి చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం కళాశాల అదనపు తరగతుల నిర్మాణం, వసతుల కల్పన కోసం వారికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా విద్యాధికారి డి.వాసంతి, కో ఆర్డినేటర్ క్వాలిటీ ఎడ్యుకేషన్ శ్రీనివాస్ రెడ్డి, ఎం ఈ ఓ నెహ్రూ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. సురేశ్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.అరుణ, అధ్యాపకులు డా. హెప్సిబా, మధు, డా. కొలిపాక శ్రీనివాస్, డా.సారంగపాణి, డా. ప్రవీణ్ కుమార్, సుజాత వివిధ విభాగాల అధిపతులు, భోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రామప్పకు ప్రపంచ సుందరీమణుల రాక

## అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

## రామప్పలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు. బుధవారం మండలంలోని రామప్ప ఆలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రాజధాని హైదరాబాద్ నగరంలో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయాన్ని సందర్శించ నున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తో సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటి సారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చరిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించా లన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కుతూ..కదలి రావాలి

### వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి
### చరిత్రలో నిలిచిపోయే సభను విజయవంతం చేయాలి
### బారాస మండల అధ్యక్షుడు రమణారెడ్డి

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** వరంగల్ సభ తో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా ప్రతి కార్యకర్త వరంగల్ సభకు హాజరు కావాలి భారాస మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ హయంలో తెలంగాణ పురోగమన పాలన జరిగితే కాంగ్రెస్ పాలనలో తిరోగమన పాలన నడుస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఈ నెల 27న జరిగే వరంగల్ సభలో పాల్గొని కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలి, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగం, ప్రజల మనిషి మన కేసీఆర్ అని, వరంగల్ ను గమ్యంగా చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ కార్యకర్తలు ప్రజలు ఉత్సాహంతో కదిలి వస్తున్నారని, 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారత రాష్ట్ర సమితి మరోసారి ప్రజల



మద్దతుతో ముందుకు సాగేందుకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమవు తుందని, ఈ సభ ఒక రాజకీయ కార్యక్రమం కాదని ఇది ఒక విశాల మైన సంకల్పానికి సంకేతమని ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్త దిశగా ప్రజలను నడిపిస్తూ ప్రభుత్వం ఉద్యమ కాలం నుండి సాధన వరకు మార్గ నిర్దేశకుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇప్పుడు భవిష్యత్తు తలుపులు తట్టేటందుకు సిద్ధమవుతున్నారని వారు తెలిపారు. గ్రామాలన్నీ ఒక్కటై ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నాయని, ప్రతి వాడ, గూడెంలోనూ ఉద్యమాత్మక జోష్ చల్లారని ఉత్సవాన్ని నింపుతుందని, వెనుకంజ లేదు వెనక్కి తిరిగేది అవసరం లేదని, బండి ఎక్కండి కేసిఆర్ సభకు తరలి రండి వరంగల్ రజోత్సవ సభను విజయం చేద్దామని పిలుపునిచ్చారు.

# వికలాంగుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

### వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోడు చంద్రమోళి మహాజన్

**గోవిందరావుపేట ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోడు చంద్రమోళి మహాజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కార్యదర్శి గుగ్గిళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి, గ్రామ కమిటీ సమావేశం కు ముఖ్యఅతిథిగా వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోజు చంద్రమోళిమహాజన్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ర్నాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు 8000 రూపాయల పెన్షన్ ఇస్తామని, సంక్షేమ పథకాలన్నీ కచ్చితంగా అమలు చేస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు బానోతు భద్రయ్య నాయక్ ఆధ్యక్షతలో వికలాంగుల హక్కుల



చైతన్య సభలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అందులో పెన్షన్ హెచ్చింపు డిమాండ్ లను సాధించుకోవడం కోసం ఇతరత్రా సంక్షేమ పథకాలను అమలు చేయించుకోవడం కోసం జరిగే పోరాటంలో ప్రతి విక లాంగులు ఉద్యమంలో భాగస్వాములై కార్యక్రమాలను జయప్రదం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రయ్య నాయక్, జిల్లా కార్యదర్శి సామ అప్పిరెడ్డి, ఎమ్మార్పీఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి ఇరుస వడ్ల రజిత, నర్రా శివప్రసాద్, సింగారపు కుష్ణంరాజు,కందుల ప్రేమలతారెడ్డి, నరాల సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొనినారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

**కథలాపూర్, ప్రభాతవార్త** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని పోసాని పేట్, దుంపేట పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పోసానిపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యతమైన ధాన్యాన్ని ప్యాడి సెంటర్ కు తీసుకురావాలని, ప్యాడి సెంటర్లలో ప్యాడి క్లీనర్ తప్పకుండా ఉండేలా తప్పతాలు లేకుండా శుభ్రం చేయాలన్నారు. మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేయాలని, వెంటనే అలర్ట్ అయి రైస్ మిల్లర్లకు పంపిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ రికార్డులు చేసుకోవాలని అని అధికారులకు సూచించారు. సెంటర్లలో ఓ ఆర్ ఎస్. ప్యాకెట్ లు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి కథలాపూర్ ఎమ్మార్వో వి వినోద్, ఎంపీడీవో, ఏఎంసీ చైర్మన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ

*ములుగు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లా సభ్యులు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్, ఐఏఎస్ గారిని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ మరియు పుష్ప గుచ్చంతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన తీర్మానాలను మరియు భవిష్యత్ కార్యాచరణలో భాగంగా దశలవారీగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉద్యోగుల పట్ల ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జెఏసి చైర్మన్ పోలురాజు, కో కన్వీనర్ వేం యాకూబ్ రెడ్డి, కో చైర్మన్లు జి. ఆదిరెడ్డి, మహమ్మద్ సర్వర్ అహ్మద్, వైస్ చైర్మన్ మక్బూల్ పాషా, డిప్యూటీ కన్వీనర్ మేడి చైతన్య, సెక్రెటరీ ఏ సునీత, చంద్రశేఖర్, టీ ప్రదీప్, ఎస్ అనిల్ కుమార్, శ్రీవానీ, జి.రమాదేవి, దిలీప్ కుమార్, వి ఉదయ్ కుమార్ రెడ్డి మరియు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ సాయి కి నాగజ్యోతి పరామర్శ

*ములుగు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*



హన్మకొండలోని ఏకశిలా హాస్పిటల్ లో కాలు ఇరిగి చికిత్స పొందుతున్న ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన యార కుమారస్వామి కుమారుడు పవన్ సాయిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి హాస్పిటల్ లోకి వెల్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, ఎట్టి జగదీష్ అన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ

*ప్రభాత వార్త వాజేడు*




జమ్మూ కాశ్మీర్ పహల్గాన్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు చేసిన దాడికి నిరసనగా వాజేడు మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అమాయకమైన టూరిస్ట్ ల పై కాల్పులు జరిపి పొట్టాన పెట్టుకోవడం దారుణమైన పిరికిపంద చర్యనిఅన్నారు. భూతల స్వర్గమైనటువంటి జమ్మూ కాశ్మీర్లో ప్రకృతి ప్రకృతి అందాలను వీక్షించడానికి విచ్చేసిన దేశ, విదేశీ టూరిస్టులను కాల్చి చంపడం దుశ్చర్య అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకొని కూకటివేలతో ఉగ్రవాదాన్ని అంతమొందించాలని అన్నారు. చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ సేవకుడు చిడం సాయి ప్రకాష్ ను దారుణంగా చంపిన దుండగులను బహి రంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, వాజేడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ దావూద్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జజ్జరి దామోదర్, కాంగ్రెస్ యువజన జిల్లా నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, జగన్నాధరాజు, ముడిగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

**భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం.**

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ప్రభాత వార్త వాజేడు

రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుధవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదిక లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనామాలు, ఎసైన్ పుస్తకాలలోని సమస్యలను





పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యుటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు,పాల్గొన్నారు.

## ఇసుక లారీ డీ కొని ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి.

**ఒక్కరికి తీవ్ర గాయాలు**

**వరంగల్ ఆస్పత్రికి తరలింపు.**

**మేడారం తిరుగు ప్రయాణంలో 163 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.**

**ఎస్సై తాజుద్దీన్.**

**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 23,ప్రభాత వార్త**: మండల కేంద్రంలోని జంపన్న వాగు రెండో బ్రిడ్జి వద్ద 163వ ప్రధాన జాతీయ రహదారిపై బుధవారం రాత్రి 9 గంటల సమయంలో రాంగ్ రూట్లో వస్తున్న ఇసుక లారీ ద్విచక్ర వాహనం ను వేగంగా వచ్చి ఢీకొట్టడంతో చిరుతపల్లికి చెందిన రవి కిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు.ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న బర్లగూడెం కు చెందిన మట్టి రవి శంకర్ కి తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఆస్పత్రికి తరలించారు. బర్లగూడెం కు చెందిన ద్విచక్ర వాహన దారులు మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ సమాచారం అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన వివరాలు సేకరించారు. నుగూరు వెంకటాపురం వాజేడు ప్రాంతాలనుండి ఇసుక లారీ వేగంగా రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జాయి అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలు కాగా ఆంబులెన్స్ లో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. ప్రధమ చికిత్స నిర్వహించిన వైద్యులు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవల కోసం వరంగల్ ఆసుపత్రికి తర లించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సామాజిక వైద్యశాలకు తర లించారు. ఇసుక లారీని పోలీస్ స్టేషన్ కి తర లించారు. లారీ డ్రైవర్ లారీ వదిలిపెట్టి పరా రయ్యాడు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లా డుతూ, ఇసుక లారీలు అతివేగంగా వాహనాలు నడప వద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు ఓవర్టేక్ చేస్తూ రాంగ్ రూట్లో వెళ్లవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘించి డ్రైవింగ్ చేయడం ద్వారా నిండు ప్రాణాలు కోల్పోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నిబంధన ఉల్లంఘించిన మద్యం సేవించి వాహనాలు నడిపిన రాంగ్ రూట్లో అతివేగంగా వాహనాలు నడిపిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.




## మేడారం అడవులను కలుషితం చేయకండి

**కలుషితం చేస్తే కఠినచర్యలు తప్పవు**

**జారకొచ్చిన యుకులు మద్యంతాగి,**

**సీసాలు పడేయ వద్దు**

**అడవులో ప్లాస్టిక్ కవర్ల ఏరివేత ,**

**కవర్లను, సీసాలను యువకులతో ఏరివేయించిన ఫారెస్టు సిబ్బంది**

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 23** మేడారం అడవులను శుభ్రంగా ఉంచండి కలుషితం చేయవద్దని ఫారెస్టు అధికారులు సూచించారు. మంగళవారం మేడారం జాతర పరిసరాలలో చెట్లలో ప్లాస్టిక్ కవర్లు, సీసాలను ఏరివేత ప్రారంభించారు. జాతరకు వచ్చిన చెట్లకింద వంటావార్పు చేస్తున్న భక్తులు, యువకులకు అవగాహన కల్పించారు.



కవర్లను పడవేయడంతో అడవిలో పడినవర్షం నీరుభూమిలోకి ఇంకకుండా కావడం, ఆనీరంతా పల్లపు ప్రాంతానికి చేరుకుని భూగర్భ జలాలు కొరతవస్తుందన్నారు. మద్యంతాగి సీసాలను పగులగొట్టి పడవేస్తె, మళ్లీజారకు వచ్చేభక్తుల కాల్లకు కుచ్చు కుంటున్నాయి .వ్యర్థపదార్తాల వలన దుర్వాసన వస్తుందని, అడవికలుషితం కావడం అందరికి అనార్థాయకమే అన్నారు.జాతరకు వచ్చిన భక్తులు తినగా మిగిలిన వ్యర్థపదార్థాలను అడవిలో పడేయవద్దని, ఆవ్యర్థ పదార్థాలతో నేలంతా కలుషితం అవుతుందన్నారు. జాతరకు వచ్చి అడవిలో తాచెట్లకింద దిగినభక్తులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫారెస్టు అధికారులు తెలిపేసూచనలు కూడాపాటిస్తె అందరికి మంచిదన్నారు. తాడ్వాయి నుంచి మొదలుకుని ప్రదానరోడ్డు వెంబడివరాం సాగర్ చెరువుదాక, నార్లాపురం చింతల క్రాస్, ఏరియాలలో బాగా కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షంనీరంతా వృథాగా పోతుందన్నారు. అడవికలుషితం మాలంగా దుమ్ము, దూలిచెట్లపై పడి మానవులకు ఇచ్చేప్రాణ వాయువు చెట్లనుంచి రాకుండా తగ్గిపోతుంది. మానవులు వదిలే కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకోకుండా చెట్లు కదలకుండా అవుతున్నాయన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన.

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మంగళవారం దక్షి ణ కాశ్మీర్ లోని పెహల్గామ్ లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యటకుల ఐడి కార్డులు చూసి ఇంకా నిద్దరన కోసం వారి పాయింట్ చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వారిని కాల్చి చంపారని,పసర 163 వ జాతీయ రహదారి పసర చౌరస్తాలో బుధవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాంతంలో ఉగ్ర మూకలు దాడి దేశమంతా ఏకతాటిపై ఖండించాలని, ఉగ్రవాదులు దేశంలో ఉగ్రవాదులను అంత మొందించాలని కోరుతూ భారత్ మాతాకీ జై అని నినాదలతో పసర చౌరస్తాలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి మహబూబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ తక్కలపల్లి దేవేందర్రావు, మాట్లాడుతూ, ఈ దేశంలో ఉన్న కొంతమంది ముస్లింలు మాత్రం హిందువులపై దాడులు జరిగితే మాత్రం స్పందించారని, అదే పాలస్తీనా లో దాడులు జరిగితే మాత్రం రోడ్డున ఎక్కి ధర్నాలు కార్యక్రమం చేపడతారు. వారికి తోడు కొంతమంది హిందువులు మద్దతు,మరీ పశ్చిమబెంగాల్లో కొన్ని రోజులుగా హిందువుల మీద దాడులు జరుగుతున్నాయి. మంగళవారం జమ్ము కాశ్మీర్లో పర్యటకులపై దాడులు జరిగాయని కానీ సెక్యులరిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను జెండాలు మోసే బానిసలుగానే చూస్తున్నాయని, ఇప్పటికైనా ప్రతి ఒక్క హిందువు సంఘటితమై ఉగ్రవాదులు గాని దేశంలో ఉన్నటు వంటి ఈ దేశాన్ని ధర్మాన్ని రక్షి ంచాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని ఆయన అన్నారు. ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం తక్షణమే ప్రతీకార చర్య తీసుకుంటుందని, ఉగ్రవాదులను వేరు వేస్తదని, ఉగ్ర దాడులను ప్రజలంతా ఖండించాలని,హిందువులపై జరిగిన ఈ దాడిని హిందూ బంధువులందరూ ముక్త కంఠం తోఖండించాలని ఆయన కోరారు కోరనైనది .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు రాంబాబు ,బిజెపి జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు మార్గ సతీష్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, కర్ర సాంబశివరెడ్డి పసుల బాబురావు మధు వలపదాసు రవిశంకర్ మురళి రామకృష్ణ సమ్మయ్య ,ధర్మారావు సాంబయ్య సంసూద్ రాజన్న నాయక్ వెంకటరామయ్య రెడ్డి బజారు క్రాంతి కుమార్ బైరి అశోక్ సామ అశోక్ చామర్తి రమేష్ సామ మల్లారెడ్డి సత్యనారాయణరెడ్డి మురళి భూక్య వెంకన్న





న శ్రీనివాస్ పెట్టిచెన్నయ్య వల్లూరి సుబ్బారావు తదితరులు వ్యాపారస్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ఆంగ్ల బాష దినోత్సవం

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆంగ్లబాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎంకే రహీమూద్దిన్ సమన్వయకర్తగా, ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎం కళాశాల ప్రొ.బి.సుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఆంగ్లబాష యొక్క గొప్పతనాన్ని, షేక్స్పియర్ రచనలు ఆంగ్లబాషపై చూపించిన ప్రభావాన్ని తెలియజేస్తూ, విద్యార్థులు కూడా అతని యొక్క నవలలను చదివి ఆంగ్లబాషపై మక్కువ పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, తెలుగు విభాగం నుండి ఎస్.రజిత, హిందీ విభాగం నుండి డా.గాయత్రి, స్టాఫ్ సెక్రటరీ డా.సోమయ్య, డా.రాంబాబు, డా.రాజీరు, డా.భద్రు, డా.సంధ, ఆర్,రుద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సర ముగింపు వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ ఆధ్వర్యంలో విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి వారికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా ప్రగతి పత్రాలు అందించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్లు నల్లా భారతి, పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు పిల్లలు చదువుతో పాటు సంరక్షణ బాధ్యత తీసుకున్నామని వేసవికాలంలో కూడా పిల్లలను ఎండ తీవ్రత నుండి కాపాడుకుంటూ ప్రతి రోజు కొంత సమయాన్ని కేటాయించి ఇంటి వద్ద చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, పద్మ, సీఆర్పీ సుధీర్, అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, ఎండి గౌసియా, ఆయా సునీత, పేరెంట్స్ మౌనిక, మహబూబీ, రమ, లింగయ్య, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో పట్టుబడిన వాహనాలకు జిల్లా ప్రొహిబిషన్ అధికారి అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మురళీధర్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. ఇట్టి వేలంపాటలో అధిక సంఖ్యలో పాల్గొని 34 వాహనాలను కొనులోడు చేయడం జరిగి. ఈ వాహనా విక్రయం ద్వారా 312000 రూపాయలు, దీపిఐ జీఎస్టీ 50460 రూపాయలు మొత్తం 362460 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం జరిగిందని తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించాలి

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.సాంబశివరావు అన్నారు. మంగళవారం మహేశ్వరం, నర్సంపేటలో పర్యటించి వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సమయ పాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాత శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీ, ప్రోత్సహించాలన్నారు. అనవసరమైన సిజేరియన్లు జరగకుండా గర్భిణీలకు వారి కుటింబీకులు సాదారణ ప్రసవాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఇమ్మ్యూనేషన్ క్యాచ్ ఆఫ్ ప్రోగ్రాములో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కోరారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తగు వైద్య సేవలను అందించాలని నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాదులు, వడదెబ్బపై ప్రజలలో అవగాహన కలినంపచాలని, ఎలాంటి వ్యాదులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరారు. సంక్రమిత వ్యాదులు, అసంక్రమిత వ్యాదులు, నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సాంబశివరావు, స్థానిక వైద్యాధికారులు, డా.అరుణ్‌కుమార్, డా.శ్రవణ్‌కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు రామలింగయ్య, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయుటకై పట్టణం నుండి అత్యధిక జనాన్ని తరలించడానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటి 20, 21. 23, 24వ వార్డుల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్,ద జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి నల్ల మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎంవి.రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జాతిపిత బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో జరగబోయే రజతోత్సవ మహాసభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఒక్కటి కూడా నెరవేర్చకుండా దగా చేస్తుందని కాబట్టి రాభోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు యువకులను నిరుద్యోగులను, ఉద్యోగస్తులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాభోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు అధ్యక్షులు గోనె యువరాజు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, పుల్లూరి స్వామిగౌడ్, 20 వార్డు అధ్యక్షుడు రావుల సతీష్, రాంరెడ్డి, 21వ వార్డు అధ్యక్షుడు ఐలోని శ్రీనివాస్, తోటకూరి సదానందం, 23వ అధ్యక్షుడు టార్జాన్, మంద ప్రసాద్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



నెక్కొండ మండలం చిన్నకోర్పోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొన్నం శ్రీనివాస్ కుమార్తె స్వర్ణలత సంపత్‌ల వివాహానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి, కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, చిన్నకోర్పోల్ కాంగ్రెస్ నాయకులు గంగపురి చంద్రమౌళి, చింతల వేణు, మాజీ ఎంపిటిసి బోడ లాలు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్‌లో హిందులపై జరిగిన తీవ్రవాదుల దాడిన ఖండిస్తున్నాం

-తడుక వినయ్‌గౌడ్

నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త




జమ్ము కాశ్వీర్‌లో హిందులపై జరిగిన తీవ్రవాదుల దాడిని ఖండిస్తున్నామని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్‌గౌడ్ అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో హిందువులపై దాడికి పాల్పడుతూ మరణకాండ సృష్టించడాన్ని ఆయన ఖండించారు. భారతదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు మత సంస్థలు, ఉగ్రవాద సంస్థలకు అండగా నిలుస్తూ ఆశ్రయం కల్పిస్తూ ఉన్నాయని ఇప్పటికైనా వారు ఉగ్రవాదులకు సహాయం అందించడం ఆశ్రయం కల్పించడం మానుకోవాలని లేదంటే భవిష్యత్తులో వారికి కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రభుతనం గట్టిగా బుద్ధి చెబుతుందని అదేవిధంగా పాకిస్తాన్‌కి కూడా దీటైన సమాదానం ఇస్తుందని ఈట్‌క జవాబు పత్తర్ సే దేంగే నినాదాన్ని చేసి చూపెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నాయకులు వల్లె పర్వతాలు, గుగులోతు తిరుపతి, నాగపూరి సాగర్ పాల్గొన్నారు.

## ఇంచార్జి తహసీల్దార్ తీరుపై మండుటెండలో ధర్నా

నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఇంచార్జి తహసీల్దార్ తీరును నిరసిస్తూ కార్యాలయం ముందు మండుటెండలో ప్రజా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొల్ల నరేష్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం నల్లబెల్లి తహసీల్దార్ వ్యక్తిగత సెలవుపై వెళ్లి ఇంచార్జి తహసీల్దార్, దుగ్గొండి, రవిచంద్రరెడ్డిలకు బాధ్యత ఇవ్వగా గత మూడు రోజుల నుండి కార్యాలయం రాలేకపోవడం వలనల కార్యాలయంలో కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్స్, ఇతర సర్టిఫికెట్లు, వివిధ గ్రామాలలోని రైతులు, భూమి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకొని, కార్యాలయంకు గత మూడు రోజుల నుండి రైతులు రావడంతో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో వారి సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తహసీల్దార్, విధులకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిల్వర్ జూబ్లీ వేడుకలకు ప్రజలు రచయితలు మేధావులు కార్యకర్తలు రావాలి...

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఈనెల 27న జరగబోయే టీఆర్ఎస్ రజితోత్సవ సభ వస్తున్న సందర్భంగా సభ వేదికను తిలకించి మాట్లాడారు వారితోపాటు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్. తోపాటు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్ల తో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందనీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని రెండు పర్యాయాలు అభివృద్ధి పదంలో నడిపించి ఈనెల 27న 25వ రజతోత్సవ సభను నిర్వహించుకుంటున్న సందర్భంగా ఎల్కతుర్తి చింతలపల్లి లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగుతుంది మూడు ఉమ్మడి జిల్లాల రహదారుల నుండి వచ్చే కార్యకర్తల వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది వరంగల్ రూట్ నుండి వచ్చే వాహనాలకు ఎల్కతుర్తి ప్రారంభంలోనే ఏర్పాటు చేయడం జరిగింది ఇటు సిద్దిపేట నుండి వచ్చే వాహనాలకు ఇంద్రనగర్ ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది కరీంనగర్ నుండి వచ్చే వాహనాలను ఎల్కతుర్తి గ్రానైట్స్ ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభ ఎవరిపై పోరాటం చేసేందుకు కాదు మా పార్టీ రజతోత్సవ సభ మాత్రమే సభకు వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన తాత్కాలిక అంబులెన్స్ సదుపాయం . తాత్కాలిక హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా సభకు వచ్చే కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా టాయిలెట్స్ గాని 10 లక్షల వాటర్ బాటిల్స్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది . వీలైనంత త్వరగా సభ ప్రాంగణానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు జమ్ము కాశ్మీర్లో జరిగినటువంటి ఉగ్రదాడి బాదకరం......కేటీఆర్ జమ్ము !! కాశ్మీర్ ఉగ్రదాడి లో మన దేశ పౌరులు చనిపోవడం భదకరమని వార్త ఆత్మ శా ఓ రెండు నిమిషాలు సభవేధికలో మోనం పాటించి మాజి ఐటీ మంత్రి తారక రామారావు ఈ సందర్భంగా ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలోమాజీస్పీకర్ మధుసూదన్ చారి జిల్లా బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వినయ్ భాస్కర్ మాజి ఎమ్మెల్యేలు తోపాటు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు



## సమస్య వుంటే తన దృష్టికి తీసుకరండి..

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

*వరంగల్ క్రైం ఎప్రిల్ 23 ప్రభాతవా*

వ్తరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిష నరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై సంబంధిత పరిపాలన విభాగం అధికారులు పరిష్కరించాలని అదేశించారు. పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని వ్యక్తిగత శ్రద్దతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని విధులపై ఫిర్యాదులు రావద్దని అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరిస్తారని లేని పక్షంలో సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేంద్రతో పాటు ఆర్.ఐ పాల్గొన్నారు.



## విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### కాకతీయ యూనివర్సిటీ డీన్. సి డి సి ప్రొఫెసర్ వరలక్ష్మి

### ఘనంగా వాగ్దేవిలో ప్రేరణ 2025

*ఖిలా వరంగల్, ప్రభాతవార్త*

విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని మంచి వ్యాపారవేత్తలు గా ఎదగాలని కాకతీయ యూనిర్సిటీ డీన్ సిడిసి ప్రొఫెసర్ వరలక్షి మ్ర సూచించారు.బుధవారం గ్రేటర్ వ రంగల్ పరిధి ఖిలా వరంగల్ మం డలం బొల్లికుంట వాగ్దేవి యజమాన్యం విద్య సంస్థ ఆధ్వర్యంలో వి ద్యార్థులు దాగివున్న నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు ప్రేరణ 20 25 కార్యక్రమాన్ని డాక్టర్ హెచ్ ఓ డి భాస్కరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూని వర్సిటీ డి సి డి సి ప్రొఫెసర్ వరలక్షి మ్ర పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ర్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకునేందుకు ఇలాంటి కార్య క్రమాలు దోహదపడతాయని అ న్నారు.ఈ ప్రేరణ 2025 కన్వీనర్గా డాక్టర్ స్రవంతి వ్యవహ రించా రు .ఈ ప్రేరణ ముగింపు కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూ టీ జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,వరంగల్ గంశ్యం సోలంకి బ్యాంకింగ్ రంగంలో ఎం బీఏ విద్యా విశిష్టతను ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ప్రొఫెసర్ ఎస్ఎస్వి ఎన్ శర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు పాల్గొ నడం ద్వారా అనేక రకాలైన నైపు ణ్యతలను అభివృద్ధి చేసుకుని సంఘానికి ఉపయోగపడే వారుగా ఉంటారన్నారు.అనంతరం అసిస్టెం ట్ వైస్ ప్రెసిడెంట్ విగ్నేష్ ఎఫ్ అండ్ ఏ సైట్ లీడ్, వరంగల్ జెన్ ఫ్యాక్ట్ కృత్రిమ మేధస్సు దాని ప్రాముఖ్య త గురించి వ్యాఖ్యానించారు. కార్యక్రమాలు నిర్వహించిన మార్కెటింగ్, ఫైనాన్స్,హెచ్ ఆర్ డిష్ క్విజ్ ,యంగ్ మేనేజర్ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వాణిదేవి,డైరె క్టర్, వాగ్దేవి కళాశాల,ఎంబీఏ కళా శాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఇంద్రసేనారెడ్డి, హెచ్ ఓ డి డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ శివ శంకర్, ప్రొఫెసర్ కట్ల రాజేందర్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జా మినేషన్స్ ,కాకతీయ యూనివ ర్సి టీ, వాగ్దేవి కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ముస్తాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ తిరుప తిరావు, డాక్టర్ మురళి, డాక్టర్ సరోజ,డాక్టర్ సరిత, డాక్టర్ భార్గవి డాక్టర్ దీప్తి,డాక్టర్ రాధిక, డాక్టర్ వేణు,ముక్తేశ్వర్,దీప,రజిత, వివిధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## భూ వివాదాల పరిష్కారానికి భూభారతి:

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్

*భీమదేవరపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన భూమి వివాదాల పరిష్కారానికే భూభారతిఅని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ అన్నారు. బుధవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా ఒక అడుగు ముందుకేసి భూభారతి చట్టం రైతుల సంపూర్ణ హక్కుకోసం ఏర్పాటు చేస్తుందని అన్నారు. భూమిపై కచ్చితమైన హక్కులు భద్రత పారదర్శకత కల్పించడమే



భూభారతి ముఖ్య ఉద్దేశమని రైతులకు కేవలం భూ రికార్డులు పరిరక్షణ మాత్రమే కాదు ఆర్థిక స్థిరత్వానికి మూల స్తంభంగా తోడ్పడుతుందని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి రైతుకు భూభారతి చట్ట ప్రయోజనాలు చేరేలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# వరంగల్ వార్త

## నిబంధనలకు విరుద్దంగా గ్రామాల్లో చిల్లర కాంటాలు

*నడికూడ, ఏప్రిల్ 23,ప్రభాతవార్త:*

నిబంధనలకు విరుద్దంగా గ్రామాల్లో చిల్లర కాంటాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గ్రామాల్లో రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తూ ఎలాంటి లైసెన్స్ లేకుండా గ్రామాల్లో వ్యాపారం చేస్తూ మధ్య దళారులు లక్షల సంపాదిస్తున్నారు. రైతులు పండించిన పంటను గ్రామాల్లో రైతు కల్లాల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి వారు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో కొందరు వ్యాపారులు తూకాల్లో తేడా చేస్తూ రైతులను మోసం చేయడం జరుగుతుంది. ఎలక్ట్రానిక్ కాంటాలలో ఈ మోసం ఎక్కువ జరుగుతుంది. గతంలో మండలంలోని గ్రామాల్లో పక్క మండలాల నుండి కొందరు వ్యాపారులు వచ్చి మార్కెట్ ధరతో పత్తి కొనుగోలు చేస్తామని రైతులకు నమ్మించి కాంటాలో తేడా చేయగా వారిని రైతులు గమనించి నిలదీసిన సంఘటనలు కూడా మండలంలో చోటుచేసుకున్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో రైతుల పంటను కొనుగోలు చేయడం ద్వారా పంట ఉత్పత్తులు మార్కెట్ కు రాకపోవడంతో మార్కెట్ ఆదాయాన్ని గండిపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలు జీరో వ్యాపారం జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినబడుతున్నాయి. సంబంధిత అధికారులు మార్కెట్ కమిటీ పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో వ్యాపారులకు ఆడింది ఆట పాడింది పాటగా తయారైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మార్కెట్ కమిటీ పట్టించుకోని గ్రామాల్లో జీరో దందా అరికట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

## రాక్షస పాలన అంతంకు రజితోత్సవం: బిఆర్ఎస్

*భీమదేవరపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని రాక్షస పాలన అంతంకు రజితోత్సవ సభఅని ముల్కనూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం అన్నారు. బుధవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతుండడంతో కెసిఆర్ రజితోత్సవ సభతో తిరుగుబాటుకు నాంది అని అన్నారు. ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే ఉద్యమ పార్టీ పార్టీతో రాజకీయ పార్టీగా ఎదిగి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్రం కావాలనికేసీఆర్ కేంద్ర రాష్ట్ర మంత్రి పదవులనే వదిలేసిన తెలంగాణ ముద్దుబిడ్డ అని అన్నారు. కాంగ్రెస్ ఏడాదిన్నర కాలంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కాకుండా పదవుల కోసమే పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. రజితోత్సవసభను కాంగ్రెస్ పార్టీకి తిరుగుబాటు సభగా ప్రజలు అభివర్ణించడం హర్షణీయమని అన్నారు. రజితోత్సవ సభకు తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా రావడానికి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. మండలంలోని కెసిఆర్ అభిమా నులు శ్రేయోభిలాషులు రజితోత్సవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు

## కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లో చేరికలు

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండలంలోని లింగమోరిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ కార్యకర్తలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో యువ కులు బుధవారం హనుమకొండలో మంత్రి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వా రికి గులాబీ కండువా కప్పి సాధార ణంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ తోపాటు వివిధ పార్టీల నుండి చేరిన వారిలో బేతి సాయి,పిడుగు రాహు ల్ పిడుగు సన్నీ నీరటి సిద్దు ఎస్.కె మదర్,సాజిత్ ఎస్.కె రంజా న్ ఎస్ డి హోలీ, చిన్న కాసిం ఉన్నారు.ఇన్చార్జి తంపుల మోహన్,తక్కల పల్లి చంద్రావు,గుజ్జ గోపాలరా వు,నాయకులు మరుపట్ల దేవ దాసు,మాజీ ఎంపిటిసి దామెర అనూష అనిల్ గ్రామ శాఖ అధ్య క్షుడు జిందా, కుంట తిరుపతి, చంటి,. పెద్ద కాసిం హుస్సేన్,పెద్ద హుస్సేన్,దామెర,ఈశ్వర్,బేబాని,యాదవ్,హరీష్ పాల్గొ న్నారు.



జనగామ వార్త

## టూరిస్ట్‌లపై దాడులపట్ల ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**- మృతులకు సంతాపంగా క్యాండిల్స్‌తో ర్యాలీ..**

*జనగామ టౌన్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :*



జమ్ము కాశ్మీర్ పర్యటకులపై ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ వెల్గంలో టూరిస్ట్ లపై జరిగిన దాడులపట్ల ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ పర్యటకులపై ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ వెల్గంలో టూరిస్ట్‌లపై జరిగిన దాడులు 26మంది మృతి చెందడం బాధాకరమని, మృతిచెందిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దాడుల వెనుక ఉన్న ఉగ్రవాదులను కేంద్రం వారిపై తగిన చర్యలు తీసుకుంటుందని, జమ్ము కాశ్మీర్లో ఉన్న లష్కరేతోయిబా ఉగ్రవాద సంస్థల ను కేంద్ర ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తుందని, ఈ దాడికి యావత్ ప్రపంచం ఖండించిందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను గుర్తించి పాకిస్తాన్ తొత్తులుగా వ్యవరించే వారిపట్ల ఉక్కుపాదంతో అణచి వేయాలని హిందూ సమాజం ఏకం కావాలని ఉగ్రవాదసంస్థలను వేరీ పారేసేదాకా కేంద్ర ప్రభుత్వం నిద్రపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, పెరుమాండ్ల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్ అసెంబ్లీ కన్వీనర్ అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయఎల్లయ్య, గుజ్జుల నారాయణ, పెద్దోజు జగదీష్, మహిళా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మీ, మాలతి రెడ్డి, లక్ష్మీ, పట్టణ అధ్యక్షుడు అనిల్, రవి అంజిరెడ్డి, రాజా,నవీన్ రెడ్డి హరిప్రసాద్, నరసింహచారి, యువమోర్చా నాయకులు మహిపాల్, సంతోష్, నవీన్, నరసింహారెడ్డి వివిధ మండలాధ్యక్షులు వేణు, సంపత్, సట్ల రమణ, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు సంతాపంగా క్యాండిల్స్‌తో ర్యాలీ

*జనగామ, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :*



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ వాస్తు గణపతి దేవాలయం నుంచి ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం వరకు క్యాండిల్స్ వెలిగించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో మృతులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా వీహెచ్‌పీ అధ్యక్షులు మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ ఇప్పటికైనా హిందువులు మేలుకొని కలిసికట్టుగా ఉంటూ ఏ అపాయం వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, తెలంగాణ మాల మహాసభ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు తాటికుమార్, చించు శ్రీకాంత్, విఘ్నేష్‌పటేల్, వెంకన్న, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల హక్కులను కాపాడే చట్టం

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :*

గత ప్రభుత్వం భూస్వాముల కోసమే ధరణి తీసుకువచ్చిందని ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు, రైతులకు వివరించారు. రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఇప్పుడు అలాంటి సమస్యలు తాలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. ధరణి వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదని, కేవలం భూస్వాములకే లాభం జరిగిందని తెలిపారు. ఇప్పుడు పేద రైతులకు న్యాయం జరిగే విధంగా



అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయ్యిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబంధించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందన్నారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతివ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్‌ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చు అని అన్నారు. జూన్ 2నుండి ఆన్‌లైన్‌లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని ఆర్డీవో కే గోపీరామ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, తహసీల్దార్ ఎండీ మోసిన్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

*జనగామ, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :*

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పచ్చటి మైదానంలో ఆహ్లాదంకోసం వెళ్లిన పర్యాటకులపై మంగళవారం రోజున ఉగ్రవాదులు పాశవికంగా కాల్పులు జరపడం ఉగ్రవాదుల పైశాచికానికి నిదర్శనమని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉగ్రవాదుల దాడిని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈసందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు



చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దాడికి పాల్పడిన ఉగ్రమూకలను త్వరితగతిన పట్టుకొని శిక్షించాలన్నారు. అదేవిధంగా అ ఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఉగ్రమూకల దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగుప్రకాష్, చందునాయక్, బాల్నే వెంకట మల్లయ్య, అజ్మీర సురేష్ నాయక్, యాకన్న, రాథోడ్, బండ సౌందర్య, కొండ వరలక్ష్మీ, చింతకింది సోమేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపునింపే ప్రభుత్వం కాంగ్రెస్

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :*

పేదప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలంలోని కన్నాయపల్లి గ్రామంలో గతనెల మార్చి 16న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం కంచనపల్లి గ్రామంలో 50లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం కంచనపల్లి గ్రామంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన



సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కన్నాయపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా కన్నాయపల్లి గ్రామం మోడల్‌విలేజ్‌గా మారబోతుందని, నియోజకవర్గంలో మండలానికి ఒకగ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టుగా కన్నాయపల్లి గ్రామాన్నిఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఒక్క కొత్తపల్లి గ్రామంలోనే 44ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. 15రోజులలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మూడునెలల్లో మహిళా భవనం మంజూరు ఇస్తానని తెలిపారు. 50లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును నేడు ప్రారంభించ కున్నట్లు వెల్లడించారు. రఘునాథపల్లి నుండి కంచనపల్లి రోడ్డు కంచనపల్లి నుండి రామన్నగూడెం రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఘనపూర్ నుండి అశ్వరావుపల్లి ప్రధాన సిసి లైనింగ్ కు 148కోట్లు మంజూరు అయ్యాయని, ఆ పనులు పూర్తి అయితే కంచనపల్లి రైతులకు రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది వరకు రెండు పంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, హౌసింగ్ పీడీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి




**-బిఆర్‌టియు జిల్లా**

**అధ్యక్షుడు గోనె యువరాజు**

*నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*




మే 1న జరిగే మేడేను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పిలుపునిచ్చారు. నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో మేడేను జయప్రదం చేయాలని కోరుతూ మార్కెట్ యార్డులో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి అమరులైన వారిన స్మరించుకుంటూ భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయడానికి గత స్మృతులు జ్ఞాపకాలు నెమరు వేసుకొని కార్మికుద్యమ నాయకులు చేసిన పోరాటాలను స్మరించుకొని జరుపుకునే మేడే కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని అన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక, వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాడువాయి యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెరమాండ్ల రవి, హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, మార్కెట్ నాయకులు మూట పెద్ద మనుషులు, అన్నం రాజు, కదారి అనిల్‌కుమారస్వామి, రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణం

*చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



తమ గ్రామానికి చెందిన విద్యార్థిని ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలువడం ఎంతో గర్వకారణమని బిఆర్ఎస్ నాయకుడు కొండవీటి ప్రదీప్‌కుమార్ అన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షా ఫలితాల్లో తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన కన్నెదార మేరి సౌజన్య బాలాజీరావు, దంపతుల కుమార్తె సహస్ర ఇంటర్ ఎంపిసి విభాగంల మొదటి సంవత్సరంలో 468/470 మార్కులు సాధించడం పట్ల వారి కుటుంబ సభ్యులు బంధువులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు అందుకొని రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానంలో నిలువాలన్నారు. ఇలాంటి వారిని ఎల్లప్పుడు ప్రోత్సహించాలన్నారు. స్థానికులు కన్నెదార అనిల్‌కుమార్, అన్నమ్మ, బాలాజిరావు, పుట్టి సుందర్‌రాజు, కిషోర్, షౌరిరాజు, సుందర్, మౌనిక, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



ఈ నెల 27న ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరాల రజతోత్సవ సభకు తరలిరావాలని నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని గోపాలపురం, బొబ్బిరోనిపల్లి, చాపలబండ, అడవిరంగాపురం మైసంపల్లి గ్రామంలో శుక్రవారం సమావేశం జరిగింది. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పింది కుమారస్వామి, సింగతి రాజన్న, చందుగౌడ్, శంకేషి కమలాకర్, సింగతి కార్తిక్, గుండెకారి రవికుమార్, కామిశెట్టి ప్రశాంత్, భూంపెల్లి రజినీకర్‌రెడ్డి, నీలం పైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాల ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్

*చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ముగ్దుంపురం గ్రామంలో బుధవారం స్పెషల్ క్యాంపును ప్రారంభించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు కొనసాగే స్పెషల్ క్యాంప్‌ను ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ అంశాలపై గ్రామంలో సర్వే చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, జీవన విధానం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రహీమ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల నాణ్యతపై తల్లిదండ్రులకు అవగాహన

*చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ఎలా ఉపయోగపడుతాయనే పలు అంశాలపై మండలంలోని లింగాపురం గ్రామంలో విద్యార్థిని తల్లిదండ్రులకు బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యా సంవత్సరం చివరి రోజున పాఠశాలలోని విద్యార్థులకు మార్కులకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను అందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎండి అబ్బాస్ సలీం మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతాయన్నారు. నాణ్యమైన విద్య మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మన ఊరు మన బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతేగాక ఉపాధ్యాయుల పనితీరుపై సైతం తల్లిదండ్రులు సలహాలు సూచనలు ఇవ్వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్‌రెడ్డి, సురేష్, రమణయ్య, జయశ్రీ, పరమేశ్వర్, పద్మ, వీరస్వామి, ప్రైమరి పాఠశాల హెచ్ఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోప్ ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు

*చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

ఇటలీ ఫోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫోప్ మరణించిన సందర్భంగా స్థానిక పునిత రాయప్ప దేవాలయంలో విచారణ గురువు యాగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. యేసుక్రీస్తు మందిరంలో ఫోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాంతి చేకూరాలంటూ ప్రార్థించారు. ఇలాంటి మహోన్నత వ్యక్తి కోల్పోవడం సమాజానికి లోటన్నారు. ఆయన ఆశయ సాధన, శాంతి మార్గంలో ప్రయణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ నాగోతు బాలజోజి, ఆరోగ్యశౌరిలు, అన్నమేరి, రోజ్‌లీనా, సుజాత, గుడిపెద్దలు కొండవీటి ప్రదీప్‌కుమార్, మల్లవరపు ఇన్నయ్య, స్థానికులు రెడ్డిమాస్ ఫ్రాన్సిస్, నాగోతు సాల్మాన్, పూదోట అర్లయ్య, రెడ్డిమాస్ కిషోర్, జాన్‌క్లిష్టోఫర్, రాజీవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ కళాశాల విద్యార్థులు ఎప్పటికి ఆణిముత్యాలే

*చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతంలోని అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థులు ఎప్పటికి ఆణిముత్యాలేనని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి అన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షా ఫలితాల్లో కళాశాలకు చెందిన పెండ్యాల అక్షయ (బిపిసి) సెకండియర్, మంచిక లక్ష్మీప్రసన్న ఎంపిసి సెకండియర్‌లో, వేమునూరి కీర్తన, బొల్లోజు రిషిత సిఇసి సెకండియర్‌లో, కొంకాల సౌమ్య, బాదావత్ మమత ఎంపిసి ఫస్టియర్‌లో, గందం హాసిని బిపిసిలో అంజని పూజితలు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో నిలిచారు. ఈ మేరకు ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం వివిధ రకాల ఆటపాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో సైతం కళాశాల విద్యార్థులు వార్షిక పరీక్షల్లో సత్తా చాటారన్నారు. కళాశాల యొక్క ప్రత్యేకతను వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లిదండ్రుల సహకారం తోడైతే కళాశాలను మరింత పటిష్టం చేస్తామన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, మీనాకుమారి, యాకయ్య, సూరిబాబు, మౌలాల్, సాయిబాబు, మంజుల, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండలంలో కొనుగోలు కేంద్రాలను**

**ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**

*గణపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త*




ప్రభుత్వ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.. రైతులకు సూచించారు. బుధవారం సాయంత్రం గణపురం మండల కేంద్రంతో పాటురవినగర్ ,జంగుపల్లిగొల్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని.. ఇలాంటి అనేక హామీలను ఇచ్చి పదేళ్లు ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఇంతకీ ఇరవై ఐదేళ్ల ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణ పదాన్ని తీసేసిన బీఆర్ఎస్ పార్టీకా? అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటసివిల్ సప్లై డిఎం రాములుతహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, వ్యవసాయ శాఖ ఏవో ఐలయ్య పిఏసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా పిఏసిఎస్ వైస్ చైర్మన్ సిరిగి నేని బాబురావు, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, సూర్యనేని సంపత్ రావు, పోశాల మహేష్ గౌడ్, ఓధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## జడల్ పేటలో పిచ్చికుక్కల స్వైర విహారం

**బాలికను తీవ్రంగా గాయపరిచిన కుక్క**

*చిట్యాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:*



మండలంలోని జడలు పేట గ్రామంలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రత్నం రమేష్ కుమార్తె నైనిశా ఇంటి వద్ద ఆడుకుంటున్న క్రమంలో పిచ్చికుక్క బాలికపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం బాలికను ఎంజీఎం కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో సంచరిస్తున్న పిచ్చి కుక్కలను నివారించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కస్తూరిభాలో విద్యార్థినీలకు ప్రగతి పత్రాల అందజేత

**-బుర్ర కథతో ఆకట్టుకున్న అక్షయ బృందం**

**-ఇంటర్ ఫలితాల్లో టాపర్‌లుగా నిలిచిన వారికి అభినందన సన్మానం**

*కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



కస్తూరిభా కాటారంలో బుధవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి విద్యార్థినీలకు ప్రగతి పత్రాలను అందజేసినట్లు కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. 17నుండి 22వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈమేరకు స్టేట్ ఆఫీసర్ వారి ఉత్తర్వుల మేరకు 17నుంచి 22వరకు పలు



కార్యక్రమా లు నిర్వహించి నట్లు తెలిపారు. విద్యార్థినీల స్వీయ కవితలు, కథలు, చిత్రలేఖనన వారి యొక్క గోల్స్ చార్ట్ రూపంలో ప్రదర్శన, స్పోకెన్ ఇంగ్లీష్‌లో భాగంగా విద్యార్థినీలు కొన్ని అంశాలపై మాట్లాడటం కస్తూరి విజయం పుస్తకాలు చదడవం జరిగినట్లు తెలిపారు. బాల్య వివాహాల అంశంపై ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన బుర్రకథని 9వ తరగతి లఅక్షయ బృందం ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో టాపర్‌లుగా నిలిచిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినీలు అభినందించి ఘనంగా సన్మానింపజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినీలు విజయ, సరిత, అరుణ, సుజాత, మణిమాల, రాజమణి, స్వప్న, కవిత, శ్రీలత, మణిమాల, శిరీష, నళిని, రాజేశ్వరి, లక్ష్మీ, విద్యార్థినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లస్వామి శ్యామల దంపతుల కుమార్తె అరుణ జ్యోతి కిషోర్ వివాహ వేడుకల్లో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విడిదినేని అశోక్, కట్కూరు శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ,ఎండి చోటే మియా, ఓదాకర్, మోటపోతుల శంకర్, కోయిల కార్తీక్, జన్ని మొగిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## పర్మినెంట్ రహదారి సౌకర్యం ఏర్పాటుకు కృషి చేయండి

*గార్ల, ఏప్రిల్23 ప్రభాతవార్త:*

రైల్వేఫ్లైఓవర్ రహదారి బ్రిడ్జి నిర్మాణం దృష్ట్యా రైల్వేగేటు మూసివేత, సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం దృష్ట్యా ప్రయాణికులు, వాహనదారులు సరియైన రహదారి సౌకర్యం లేక రోజులు, నెలలు తరబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకు ప్రత్యామ్నాయంగా పర్మినెంటు రహదారి సౌకర్యం కల్పించాలని డోర్నకల్, గార్లమండల ప్రముఖులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. రాకపోకలకు ప్రత్యామ్నయంగా రహదారి మార్గ ఏర్పాటు చేయాలని కోరుతు డోర్నకల్ పరిశీలన నిమిత్తం వచ్చిన సౌత్‌సెంట్రల్ రైల్వే ఎడిఆర్ఎం గోపాలకిషన్, సౌత్‌సెంట్రల్ రైల్వే డిఎన్(డెన్) దినకరన్ ప్రదీప్, సంబందిత రైల్వే అధికారులను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు డోర్నకల్ గార్ల మద్య నిర్మాణంలో ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి దృష్ట్యా రైల్వేగేటు మూసివేయడం వలన నెలల తరబడి నిత్యం ప్రయాణించే వాహనదారులు, అత్యవసరాల నిమిత్తం ప్రయాణించేవారు నిత్యం అనేక అవస్థలు పడుతువస్తున్నారని సంబందిత అధికారులు శ్రద్ధచూపి వాహనదారులకు ప్రత్యామ్నయంగా పర్మినెంట్ రహదారి మార్గ కల్పించాలని కోరారు. అందుకు సంబందిత అధికారులు స్పందించి అతికొద్ది కాలంలోనే గార్ల డోర్నకల్ మండలాలకు పర్మినెంట్ రహదారి సౌకర్యకల్పిస్తామని హమీ ఇవ్వడం జరిగిందని అందుకు కృతజ్ఞతలు తెలిఇపనట్లు వారు అన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖులు కందునూరి ఈశ్వరలింగం, పానుగంటి రాధాకృష్ణ, పృధ్వినాయక్, రాజు, సంగిశెట్టి ప్రభాకర్, వీరన్న, జానిమియా, మంగ్య, రాజేందర్, తదితరులున్నారు.

## పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి

*మహముత్తారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



మహాముత్తారం మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి పదవి విరమణ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ మందల రవీందర్ రెడ్డి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంజీవరెడ్డి సేవలు అమూల్యమని వారు విద్యార్థులను తన పిల్లలుగా భావించి వారి భవిష్యత్తు కోసము అనేక రకాల కార్యక్రమాలు చేసి మండల అభివృద్ధికి విద్యలో చాలా కృషి చేశారని, ఉద్యోగ విరమణ పొందడం మనందరికీ చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. కానీ ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఉద్యోగ విరమణ ఉంటుంది అని దానిని వారు ఆస్వాదించి భావి జీవిత సకల సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, సామాజిక రంగంలో ముందు ఉండి సామాజిక సేవలతో తన శేష జీవితం గడిపి ఆదర్శప్రాయంగా నిలవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, డిప్యూటీ తాసిల్దార్ ఇమామ్ బాబా, పాఠశాల ఉపాధ్యాయ బృందము కుసుమ కృష్ణమోహన్, గీత రాణి, కామిడి సతీష్ రెడ్డి, సదానందం, రాజేంద్రప్రసాద్ మహముత్తారం మండల పిఆర్‌టియు అధ్యక్షులు రవి నాయక్, సక్రాం నాయక్, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, సదయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దారం యువరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్రకు జిల్లా నేతల సంఘీభావం

*గణపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

దారం యువరాజ్ ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్రకు భూపాలపల్లి జిల్లా నేతలు బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఆరాధ్య దేవతలైన శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మ ల సన్నిధి నుండి దర్శించుకొను ఈ నెల 18 శుక్రవారం ముదిరాజ్ ల పట్ల జరుగుతున్న వివక్ష విద్య ఉద్యోగ ఉపాధి ఆర్థిక సామజిక రంగాల్లో ప్రభుత్వం చూపుతున్న వైఖరికి బి సి డి నుండి బి సి ఏ కు మారుసా ్తనని హామీ నెరవేర్చక పోవడం పట్ల నిరసన తెలుపుతూ "తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం అధ్యక్షులు" దారం యువరాజ్ ముదిరాజ్ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. భూపాలపల్లిముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్ జిల్లా నాయకులు మాల రవి ఆకుల దామోదర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**



*మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్23,ప్రభాతవార్త:* ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి తల్లిదండ్రులను కోరారు. బుధవారం శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ శనిగపురం పాఠశాలలో స్టాఫ్ తక్కువగా ఉన్నా రోజుకు 18గంటల పాటు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచడంలో విశేష కృషిచేస్తూ జిల్లాలోని అత్యుత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబర్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి సౌకర్యాలను కల్పిస్తున్నామని, విద్యా సామర్థ్యాలను ప్రైవేట్ రంగానికి దీటుగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిచి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ అరుణ, హరిసింగ్‌నాయక్, సైన్స్ అధికారి అప్పారావు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి అజాద్, ఉపాధ్యాయ బృందం జి.వెంకన్న, బి.వెంకన్న, పర్వతాలు, చైతన్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# అన్నిదానాల్లోకెల్లా నీటి దానం మిన్న

*మరిపెడ,ఏప్రిల్23,ప్రభాతవార్త:*



అన్ని దానాల్లోకెల్లా నీటి దానం మిన్న అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పురుషోత్తమాయగూడెంలో మల్లికార్జున ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రొప్రైటర్ చిర్రబోయిన విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న నేపథ్యంలో బాటసారులకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దాహంతో ఉన్న వారికి త్రాగునీరు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. విజయ్‌ను ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు ముందకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కళాధర్, శ్యామ్, శ్రీనివాసచారి, రామ్మూర్తి, దుర్గయ్య, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, వీరన్న, వెంకటమల్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి**

*మరిపెడ,ఏప్రిల్23,ప్రభాతవార్త:*



వేసవిలో ప్రజలు వడదెబ్బ తగులకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానాలో మొదటి మూడు నెలల్లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి బుధ, శనివారాల్లో పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ క్రమం తప్పకుండా ఇచ్చి ప్రతిది ఆన్‌లైన్ అయ్యేలా చూడాలన్నారు. టి.బి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డయాగ్నోస్టిక్‌కు క్రమం తప్పకుండా రక్తనమూనాలు పంపాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో మందులు, ఒఆర్ఎస్ ద్రావణాలు అందుబాటులో ఉండాలని, వడదెబ్బ తగుల కుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, కృష్ణ, సుదర్షన్, మాధవి, లక్ష్మి, పల్లె దవాఖాన సిబ్బంది అకిల, ఉపేంద్ర, సిరి, ఝాన్సీ, సతీష్, సాయిశ్రీ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పహిల్గాంలో ఉగ్రదాడికి అమరులైన యాత్రికులకు బయ్యారంలో కోవొత్తుల ర్యాలీ

*బయ్యారం,ప్రభాత వార్త, ఏప్రిల్ 23.* ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుని జమ్మూకశ్మీర్‌లోని పహిల్గాంలో దాడులు చేశారని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు. ఇందుకు భారత్ దీటుగా సమాధానం ఇస్తుందని అన్నారు.ఇది పిరికిపంద చర్య.పహిల్గాం ఉగ్రదాడిలో చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని వారి మృతి కి బయ్యారంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.మృతిచెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు.పహాల్గం అమరవీరులకు అంబేద్కర్ సెంటర్ నుండి కోత్త్వుల ప్రదర్శన, నల్ల బ్యాడ్జిలు ధరించి పహాల్గం అమరులకి జోహార్లు ఖబర్దార్ పాకిస్తాన్ భారత్ మాత కి జై అని నినాదాలు ఇస్తూ అంబేద్కర్ విగ్రహం ముందు కోవొత్తులు ఉంచి నివాళులు అర్పించారు. నాయిని శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్,దాసరి క్రాంతి,చంద్రయ్య,గాంధి,నరేష్, జర్రి పోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై దాడులు

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్23,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలం టేకులతండాలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ మహబూబాబాద్, డోర్నకల్ పోలీస్ టీంలు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు ముద్దాయిలపై కేసు నమోదు చేసి 13లీటర్ల సారాయి స్వాదీనం చేసుకొని 650లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు చిరంజీవి, నాగేశ్వర్‌రావు, డోర్నకల్ ఎస్సై వంశీధర్, ఎక్సైజ్ ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, కిరిటి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రాజు, వెంకటరమణ, శేఖర్, ఇబ్రహీం, భవాని తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

*మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్23,ప్రభాతవార్త:*



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కంబాలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల, తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయని మెరుగైన విద్య లభిస్తుందన్నారు. పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం ఉంచి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు సోహెన్‌బి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాణి, సతీష్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, యుగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్, వెంకన్న, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లచ్చయ్యను పరామర్శించిన రామ్మూర్తినాయక్

*మరిపెడ,ఏప్రిల్23,ప్రభాతవార్త:* మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ జిన్న లచ్చయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూక్య రామ్మూర్తి పరామర్శించారు. ప్రమాదానికి సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కొలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శిలో శంకర్‌నాయక్, జర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

*మరిపెడ,ఏప్రిల్23,ప్రభాతవార్త:* దేవయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో పుల్లూరు దేవయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వీరయ్య వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీలో దేవయ్య క్రియాశీలక పాత్ర పోషించి మండలంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనేక పోరాటాలు చేశారన్నారు. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట సోమయ్య, బాణాల రాజన్న, కుర్ర మహేష్, సత్యం, మధుసూదన్, బాబు, దేవయ్య బార్య పద్మ, కుమారుడు క్రాంతి, మండల కమిటీ సభ్యులు రాజశేఖర్, రమేష్, దుర్గయ్య, శ్రీను, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుమార్టం గదిని వెంటనే ప్రారంభించాలి

*గార్ల, ఏప్రిల్23 ప్రభాతవార్త:* మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కనే నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న పోస్టుమార్టం గదిని వెంటనే ప్రారంభించి వినియోగంలోకి తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సిపిఎంపార్టి ఆద్వర్యంలో బుధవారం శవపరీక్ష గది ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టి వైద్యాధికారికి వినతిపత్రం అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు శవపరీక్ష కోసం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాల్సిన దుస్థితి, వ్యయప్రయసాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే పోస్టుమార్టం గదిని ప్రారంభించి వినియోగం లోకి తేవాలని, ఫ్రీజర్ ఏర్పాటుచేసి, సంబందిత వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను నియమించి నాణ్యామైన వైద్యంవ అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, అంటి వీరస్వామి, షేక్ మౌలానా, మాజి ఎంపిటిసి వంగూరి పద్మ, సంగు నాగేంద్ర పవన్‌కుమార్, గిరి, ఉమా, పద్మ, సుజాత, ప్రవీణ్‌కుమార్, నవీన్, ప్రసాద్, అంజయ్య, రోగులు, తదితరులున్నారు.



# భూసమస్యల సులభతరం కోసం 'భూభారతి చట్టం'

**కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**

**ధరణితో తీర్చలేని భూసమస్యలు**

**భూభారతితో తీరుతాయి ః**

**అదనపు కలెక్టర్**

*నెల్లికుదురు,ఏప్రిల్ 23, ప్రభాతవార్త*



భూసమస్యలను సులభతరం చేసి సరిదిద్దడం కోసం ప్రభుత్వం నూతంగా 2025 'భూభారతి చట్టం'ను తెలంగాణ రాష్ట్రంలోని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో భూభారతి చట్టం 2025పై అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిదిగా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ విచ్చేయగా అదనపు కలెక్టర్ (రెవిన్యు) వీరబ్రహ్మాచారీ, తొర్రూరు అర్డీఓ గణేష్, లాండ్ రెవిన్యు అధికారి నర్సింహామూర్తి, వ్యవసాయ శాఖ జెడి



శ్రీనివాస్, స్దానిక తహాశీల్దార్ రాజు, ఎంపిడిఓ బాలరాజు పాల్గొన్న సమావేశం మోదటగా తెలంగాణ జాతీయగీతం ఆలపించి, అర్డీఓ భూభారతి చట్టం నిభందనలు చదువుతూ గతంలోని ధరిణికి, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టానికి గత వ్యత్యాసాలను వివరిస్తూ ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా కల్టెకర్ మాట్లాడుతూ... నూతన భూభారతి చట్టం 2025 ద్వార రైతులకు న్యాయమైన సులభతరమైన సేవలు అందుతాయని, ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యకు ధరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, క్షేత్రస్దాయిలో అధికారులు పరిశీలించి సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరబ్రాహ్మాఛారీ సదీర్ఘ ఉపాన్యాయంతో రైతులకు అవగాహాణ కల్పించడంతో పాటు పలువురు రైతులు రెవిన్యు సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి యాస్మీన్, ఏఈఓలు ప్రవీణ్, మణికంఠ, రవి, చందన, ప్రతిభలతోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట ః** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూబారతి చట్టం 2025 రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ఈ చట్టంతో న్యాయమైన విస్తృత సేవలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో భూభారతి చట్టంపై అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో సులభతరంగా భూ సమస్యలను క్షేత్రస్దాయిలో అధికారులకు పరిశీలించి, పరిష్కరించేందకు వీలు కలుగడం వలన సామాన్యులకు వరంగా మారనుందన్నారు. పూర్తిస్దాయిలో చట్టం జూన్2న అమలులోకి వచ్చిన తరువాత క్షేత్రస్దాయిలో గ్రామగ్రామాన గ్రామసభలు నిర్వహించి వినతులు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారీ, అర్‌డిఓ గణేష్, తహాశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ యాకయ్య, ఎంఏఓ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## మణిదీఫ్‌కు ఇంటర్‌లో స్టేట్ 2వ ర్యాంక్

*నెల్లికుదురు,ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

మండల కేంద్రం నెల్లికుదురుకు చెందిన కొమురవెల్లి మణిదీఫ్ నెల్లికుదురు చరిత్రలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇంతవరకు ఎవ్వరు సాధించలేని అరుదైన రికార్డు స్టేట్ 2వ ర్యాంక్‌ను సాధించిన విద్యార్దిని బుధవారం తల్లితండ్రులు కొమురవెల్లి సంతోష్, గాయిత్రి దంపతులు, నానమ్మతాతయ్యలు కృష్ణమూర్తి, ధనలక్ష్మి దంపతులు స్వీట్లు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు, నానమ్మతాతయ్యలు మాట్లాడుతూ...ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో హైద్రాబాద్ నారాయణ కాలేజీలో విద్యనభ్యసిస్తున్న మణిదీఫ్ మొదటి నుండి మంచి క్రమశిక్షణా, పట్టుదల కలిగిన కుమారుడని, మేము అనుకున్నట్లుగానే అదే పట్టుదలతో చదివి ఎంపిసిలో 470మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ 2వ ర్యాక్ సాధించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాగ స్టేట్ 2వర్యాంక్ సాధించడం పట్ల విద్యార్ది మణిదీప్‌ను పలువురు బందువులు, గ్రామప్రజలు అభినందిస్తున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

*చిన్నగూడూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త*



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు మోహన్ అన్నారు. బుధవారం పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పేరు, ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ప్రతిమ బాధ్యతల స్వీకరణ

**- స్వాగతం పలికిన పలువురు సీనియర్, జూనియర్ జడ్జిలు**

*జనగామ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ బి.ప్రతిమ బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ కు జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ ఇ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ జి.శశి, జూనియర్ సివిల్ జడ్జ కే.సందీప స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సిబ్బంది, కోర్టు సిబ్బంది, జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.హరిప్రసాద్ యాదవ్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## ప్రతి పేదవారి కళ్ళల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డ**

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

*నరసింహుల పేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

ప్రభాత వార్త 23...ప్రతి పేదవారి కళ్ళల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యం అని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కళ్యాణ లక్షి ్మి చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడం జరుగుతుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంట్ సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ మహిళా సంఘాలకు రుణాలు రైతుల రుణమాఫీ రైతు పంట పెట్టుబడులకు పెట్టుబడి సహాయం పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం ధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్ కళ్యాణ లక్షి ్మి నిరుపేదల ఆరోగ్య సంక్షేమం కోసం సీఎం సహా నీది ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చడం జరుగుతుందని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు గుర్తుకురాని టిఆర్ఎస్ ప్రభుత్వం పాలకులకు నేడు అధికారం కోల్పోయినంత ప్రజలను విస్మరించారని మాట్లాడడం సిగ్గుచేటని అధికారులు ఉన్నప్పుడు చేయలేని అధికారం కోల్పోయిన ఇది చేస్తాం అది చేస్తాం అనే వారు మాట్లాడే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవో యాకయ్య ఆర్ఐ అఖిల్ మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## 16 బండ్లు కట్టి రజతోత్సవ సభకు తరలిన రైతులు

*ప్రభాతవార్త 23 ఏప్రిల్ దంతాలపల్లి*



ఈనెల 27న వరంగల్ లో జరిగే టిఆర్ఎస్ రాజతోత్సవ సభకు ఆత్మకూరు మండలంలోని రైతులు బండి వెనక బండి కట్టి 16 బండ్లు కట్టే అంటూ సభకు బయలుదేరారు. ఈ బండ్లకు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి కెసిఆర్ బొమ్మలతో కూడిన ఫిక్షలను, బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎడ్లబండ్లకు అమర్చి ర్యాలీగా వెళుతున్న దృశ్యం బుధవారం దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో సూర్యాపేట దంతాలపల్లి రాష్ట్ర రహదారిపై వెళుతూ ప్రభాతవార్త రిపోర్టర్ కి దర్శనం ఇచ్చారు. వారిని వివరణ అడగగా 130 కిలోమీటర్ల మేరకు ఇలానే వెళ్తామని వారు చెప్పారు. ఈ ఎండలకి సాధ్యమేనా అని అడగగా. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను తట్టుకున్నోళ్ళం ఈ ఎండలను తట్టుకోవడం సాధ్యమేనన్నారు. సభ సమయానికి చేరుకునేలా ముందుగా ఐదు రోజుల ముందు బయలుదేరమన్నారు.

## చైన్ స్నాచింగ్ కలకలం

**మహిళ మెడలో చైన్ అపహరణ**

*ప్రభాత వార్త 23 ఏప్రిల్ దంతాలపల్లి*

మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం లోని బిర్సేటిగూడెం గ్రామ శివారు పంతులు తండలో మంగళవారం రాత్రి తెల్లవారుజామున చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. తన ఇంటి వద్ద రాత్రి సమయంలో కుటుంబ సభ్యులతో నిద్రిస్తున్న క్రమంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఇంట్లోకి వచ్చి మమత నిద్రిస్తున్న క్రమంలో ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడు, రూ 90వేలు, పక్కనే ఉన్న రెండు మొబైల్ సెల్ ఫోన్లు రూ 20వేలు, మొత్తం 1,10,000 విలువ చేసే వస్తువులను దొంగలించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు.

# వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యం పొందాలి

## క్రికెట్ క్రీడోత్సవాల ప్రారంభ సభలో పిఎసిఎస్ చైర్మన్

*గూడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని, అందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ తనయుడు దివంగత నూనావత్ ధనరాజ్ స్మారకార్థం లక్కీ సీజనల్ '2' టోర్నీ పేరుతో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి కార్క్‌బాల్ క్రికెట్ క్రీడోత్సవాల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మనిషి జననం, మరణం మధ్య ఉండే జీవితకాలంలో చేసిన మంచి పనులే వ్యవస్థలో సజీవంగా వారి పేరును నిలిచిపోయేలా చేస్తాయని, పోటీ ప్రపంచంలో ఎంత సంపాదించినా సమాజహితం కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత వ్యవస్థలో చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిసలవుతూ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వీటికి దూరంగా ఉంటు సన్మార్గంలో పయనించాలని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడలు ముగిసే వరకు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు. రమేష్‌నాయక్ ఏ కార్యక్రమం చేపట్టినా తామంతా ఆయనకు అండగా నిలబడతామని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మానుకోట పట్టణ అధ్యక్షుడు గణపురపు అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే దిశగా కృషి చేస్తున్నదన్నారు. వచ్చే ఒలంపియాడ్ క్రీడలను ధృష్టిలో ఉంచుకొని కార్పోరేట్ క్రీడగా పేరున్న క్రికెట్ క్రీడలో కూడా ఈ రాష్ట్ర యువత రాణించే దిశగా ప్రయత్నిస్తున్నదన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగిన వారంతా గ్రామీణ స్థాయి నుండి వచ్చినవారేనన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ధనరాజ్ స్మారకార్థం పలువురు క్రికెట్ క్రీడాకారులకు ఈ వేదిక నుండి క్రికెట్ బ్యాట్లు, హ్యాట్స్, గ్లౌజెస్, ప్యాడ్స్ బహుకరించారు. సమావేశానికి ముందు ధనరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతని ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాల నిర్వాహకుడు రమేష్‌నాయక్ మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలలో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 62 టీములు పేర్లు నమోదు చేసుకోగా డ్రా తీయడం జరిగిందన్నారు. క్రీడోత్సవాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచే జట్లకు ట్రోఫీలతో పాటు రూ.30116, రూ.20116, రూ.10116లు నగదు పారితోషికాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇనాగురల్ మ్యాచ్‌లో గూడూరు, పాపయ్యపేట టీంలు తలపడగా పాల్గొన్న అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడోత్సవాలను బౌలింగ్, బ్యాటింగ్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, మాజీ ఎంపిటిసి ఐలబోయిన సమ్మక్క, కాంగ్రెస్ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, కంకటి ఉప్పలయ్య, బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, నూనావత్ స్వామి, బట్టు సారయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.





## బొమ్మాయికుంట పైప్‌లైన్ పునరుద్ధరణ

### రూ.14 లక్షల సిడిపి నిధులతో పనులు

*గూడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

ఒకప్పుడు గూడూరు పంచాయతి కేంద్రానికి మంచినీటి సరఫరా కొరకు ప్రధాన వనరుగా ఉన్న బొమ్మాయికుంట పైపులైన్ పునరుద్ధరణ దిశగా పనులు మొదలయ్యాయి. మిషన్‌భగీరథ అమలుకు ముందు పట్టణంలోని గూడూరు, గొల్లగూడెం, చంద్రుగూడెం ప్రాంతాలకు మంచినీటి సరఫరాను అందించిన ఈ పైపులైన్ ఉపయోగాన్ని భగీరథ తర్వాత మూసివేసారు. దీంతో కొన్ని సంవత్సరాలుగా పైపులైన్ నిరుపయోగంగా ఉండడంతో ప్రస్తుతం పనికిరాకుండా పోయింది. అక్కడక్కడ పలుచోట్ల పైపులైన్ ధ్వంసం కావడంతో పట్టణానికి మంచినీటి సరఫరా విషయంలో భగీరథ వనరుకు ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం ఈ పైపులైన్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. పట్టణవాసులకు ఇక నుండి రోజువిడిచిరోజు కాకుండా ప్రతినిత్యం మంచినీటిని అందించే ప్రయత్నానికి చర్యలు చేపడుతున్నారు. పదిహేనేళ్ల క్రితం పట్టణ శివారులోని బొమ్మాయికుంట చెరువు సమీపంలో గ్రామపంచాయతి ఆధ్వర్యంలో పెద్ద నల్లాలబావి ఏర్పాటు చేసి దాని నుండి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న లక్షాయాభైవేల లీటర్ల ఓహెచ్‌ఎస్‌ఆర్‌కు అనుసంధానం చేస్తూ పైపులైన్ నిర్మించారు. అప్పట్లో పట్టణంలో వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా ఈ బొమ్మాయికుంట బావి, పైపులైన్ ఎంతగానో ఉపయోగపడింది. ఆ తర్వాత మిషన్ భగీరథ పథకం ద్వారా ఓహెచ్‌ఎస్‌ఆర్‌లకు నీటి సరఫరా అందించడంతో ఈ పైపులైన్ వాడకం నిలిచిపోయింది. ఇటీవలి కొన్ని సంవత్సరాలుగా బావి నీటి ఉపయోగం కూడా లేకుండాపోయింది. అయితే పట్టణంలోని రెండు ప్రాంతాలకు రోజుకోవైపు నీటి సరఫరాను అందిస్తున్న పద్ధతిని మార్చి బొమ్మాయికుంట పైపులైన్‌ను ఉపయోగంలోకి తేవడం ద్వారా ప్రతి నిత్యం మంచినీటి సరఫరాను అందించాలనే స్థానిక అధికారపార్టీ నాయకుల ఆలోచన మేరకు వారు ఈ విషయాన్ని మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ ధృష్టికి తీసుకుపోవడంతో ఇటీవల పట్టణంలో ఒక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే స్వయంగా బొమ్మాయికుంట బావిని, దానికి అనుబంధంగా పైపులైన్ ఏర్పాటు అవసరాన్ని పరిశీలించారు. ఆ తర్వాత పైపులైన్ పునరుద్ధరణ కొరకు సిడిపి నుండి రూ.14 లక్షలు మంజూరు చేయడంతో ఆ పనుల ప్రారంభం దిశగా భగీరథ అధికారులు చర్యలు చేపట్టారు. ఈమేరకు భగీరథ ఎఇ దినేష్, పంచాయతి కార్యదర్శి అశోక్‌ల ఆధ్వర్యంలో పైపులైన్ నిర్మాణంపై పరిశీలన జరిపారు. బొమ్మాయికుంట బావి నుండి ఒకవైపు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఓహెచ్‌ఎస్‌ఆర్‌కు, మరోవైపు పట్టణంలోని శివాలయం వైపు సుమారు 2వేల మీటర్ల మేర పైపులైన్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన ప్లానింగ్‌ను సిద్ధం చేసారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పైపులైన్ నిర్మాణం కొరకు జరిగిన పరిశీలనలో అధికారుల వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, సూపర్‌వైజర్ లక్ష్మణ్, వాటర్‌మన్‌లు పాల్గొన్నారు.






## గిరిజన న సంక్షేమ శాఖ లో అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ ఏప్రిల్ 23 ప్రభాత వార్త*

గిర్జన సంక్షేమ పాఠశాలలు, వసతీ గృహాలలో గత సంవత్సర కాలంగా డిప్యూటేషన్స్ పై పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తో పాటు, హెచ్ డబ్ల్యూ ఓ ల యొక్క డిప్యూటేషన్స్ ను నిబంధనల ప్రకారం విద్యా సంవత్సరం ముగుస్తున్న క్రమం లో రద్దు చేసి ఎవరి స్థానాలకు వారిని పంపించాలని, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గిరిజన న సంక్షేమ అధికారి గుగులోత్ దేశి రామ్ మాత్రం



కాసులకు కక్కుర్తి పడి విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణం లో ఇష్టా రాజ్యాంగ డిప్యూటేషన్స్ ను ఈ నెల 19వ తేదీన ఉత్తర్వులను ఇస్తూ, మహబూబాద్ పట్టణం లోని, గల్స్ ఏ హెచ్ ఎస్ జి నుండి ప్రధానోపాధ్యాయుడిని పత్తిపాకకు, పత్తిపాక ఏ హెచ్ ఎస్ బాయ్స్ డిప్యూటేషన్ చేయడం, ఇద్దరూ సైతం డిప్యూటేషన్ పై కొనసాగుతున్న వారే అయిన మళ్ళీ డిప్యూటేషన్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. అదే విధంగా మహబూబాద్ గల్స్ హెచ్ డబ్ల్యు ఓ ను కొరివికి, కొరవిలో పనిచేస్తున్న హెచ్ డబ్ల్యు ఓ ను, పి ఎం హెచ్ గల్స్ మహబూబాద్ కు డిప్యూటేషన్ పై పి హెచ్ ఎం లో పనిచేస్తున్న హెచ్ డబ్ల్యు ఓ ను మహ బూబాద్ గల్స్ కి డిప్యూటేషన్ చేయడం వెనుక అంతర్యం ఏమిటని, డిప్యూటీ డైరెక్టర్ దేషి రామ్ కార్యాలయం కు వచ్చిన నాటి నుండి ముడుపుల కోసం అనేక తప్పిదాలు చేస్తున్నాడని, తక్షణమే ఇతన్ని ఈ కర్యాలయం నుండి బదిలీ చేయాలనీ, ఇతనికి ములుగు, మహబూబాద్ ఏ టి డి ఓ బాధ్యలతో పాటు డిప్యూటీ డైక్టర్ ఇవ్వడం సబబు కాదని అన్నారు. ఈ విషయం పై ఐటీడీఏ పి ఓ విచారణ చేపించి ఈ కర్యాలయం నుండి తొలగించాలని, డిప్యూటీ డైరెక్టర్ ఈ నెల 19నుండి, 22తేదీల వరకు అక్రమంగా ఇచ్చిన డిప్యూటేషన్స్ ను రద్దు చేయాలనీ, లేకుంటే దశల వారీగా ఆందోళన చే పడుతామణి, ఈక విజయ్, ఈక సాంబయ్య, పూనెం సురేందర్, సిద్దబోయిన లక్ష్మీ ... నారాయణ, కల్తీ నరేష్, బంగారి సారంగపాని, భూపతి రమేష్ లు పాల్గొన్నారు.

## ఆటో ద్విచక్ర వాహనం ఢీ

### ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మ్మాయిలు మృతి

*కొత్తగూడ ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

ట్రాలీ ఆటో ద్విచక్ర వాహనం ఢీ ఇద్దరమ్మాయిలు మృతి చెందిన సంట్రాలీఘటన మండలంలోని పెగడపల్లి రోడ్డులో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన విరాళాల ప్రకారం ఇలా ఉన్నాయి. దుర్గరం గ్రామానికి చెందిన జంగ సంపత్, ఎల్లయ్య అన్నదమ్ముల కూతుర్లు మోనిక, (18,) నవ్య (20) దుర్గారం నుండి హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వస్తుండగా కొత్తగూడెం నుండి కూరగాయల మహేంద్ర జీప్ ట్రాలీ దుర్గారం వెళ్తుండగా పెగడపల్లి రోడ్డుపై ఆటో ట్రాలీ ఢీకొనడంతో ఇద్దరమ్మాయిలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను నర్సంపేట 108 లో ఆసుపత్రికి తరలించారు. దుర్గారం గ్రామంలో విశాద చాయలు అందుకున్నాయి. ఇది తెలుసుకున్న ఎస్ఐ ఉష కుమార్ సంఘటన చేరుకొని సంఘటనపై దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.





# భూ భారతితో భూములు భద్రం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ భారతి ద్వారా సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం కలుగడమే కాకుండా భూములు భద్రంగా ఉంటాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపురం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ప్రారంభించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి అన్నారు. తెలంగాణ రాకముందు గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ భూమిని సాదా బైనామల ద్వారా కొనుగోలు చేసి గత 12ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 12అక్టోబర్, 2020 నుండి 10 నవంబర్, 2020మధ్య కాలంలో తమ భూముల క్రమబద్ధీకరణ కొరకు దాదాపు 10లక్షల మంది దరఖాస్తు చేసుకున్నా కూడా ధరణి ద్వారా అట్టి దరఖాస్తులకు పరిష్కారం లభించలేదని కానీ ఈ భూ భారతి ద్వారా ఆ దరఖాస్తులకు మోక్షం కలుగుతుందన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూసమస్యలను



పరిష్కరించడమే కాకుండా, వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్యఉద్దేశం అని తెలిపారు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కానీ అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయివరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉందని ,భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. మనిషికి ఆధార్



కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. భూమి హక్కుల రక్షణకు భూ భారతి



చట్టం ఉపయోగకరమైందని, రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**- నెల్లుట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్..:**

లింగాలఘనపూర్ మండలంలోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్‌లను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ధాన్యం ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఆర్డీఓ గోపీరామ్, మండల తహసీల్దార్ రవీందర్, ఐకేపీ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలపై డీఎంహెచ్ఓ సమీక్ష

**- అన్నిపీహెచ్‌సీల్లో వందశాతం ఇమ్యునైజేషన్‌కు చర్యలు తీసుకోవాలి**

**- డీఎంహెచ్ఓ డాక్టర్. కె.మల్లికార్జున్‌రావు**

*జనగామ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అన్ని ఆరోగ్య సూచికలపై ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డిప్యూటీ డీఎం హెచ్ఓలు, వైద్య అధికారులతో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.మల్లికార్జున్‌రావు వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎం హెచ్ఓ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో 100శాతం ఇమ్యునైజేషన్ సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్




ఆఫీసర్లకు కఠినమైన సూచనలు ఇచ్చారు. అదేవిధంగా స్వశక్తి పోర్టల్‌లో ఎబిహెచ్ఎ ఐడీ లింకేజీ 100శాతం చేయాలని, గర్భస్రావ రేటును తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో డెలివరీలను తగ్గించాలని, అదేవిధంగా జనాభా ప్రకారం ఏఎన్ఎం లకు ఏఎన్‌సీ లక్ష్యాలు నిర్దేశించాలని తెలిపారు. ఇతర ప్రభుత్వ డెలివరీలు ఎక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు వీటి యొక్క పూర్తి డేటాను కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఇమ్యునైజేషన్ సెషన్ల డేటాను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు యు-విన్, ఎంసీహెచ్ కిట్ పోర్టల్ లలో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్ పోర్టల్‌లలో అన్ని ఆరోగ్య సూచికల డేటాను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ల శాతం, 3వ 4వ చెకప్‌ల ఫాలోఅప్‌లు పెరిగేవిధంగా చూడాలని, రాష్ట్రంలో జిల్లాను మంచి స్థాయిలో ఉంచడానికి అన్ని సూచికలలో పనితీరును మెరుగు పరుచుకోవాలని పేలవమైన పనితీరు గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఎంఓలను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించే రోగుల పట్ల ప్రతీ ఒక్కరు మర్యాదగా వ్యవహరించాలని, పీహెచ్‌సీ లలో డెలివరీలను మెరుగుపరిస్తే ఇవి ప్రభుత్వ డెలివరీల శాతం కూడా మెరుగుపరుస్తాయని తెలిపారు. ఒక వారంలోపు అవసరమైన అన్ని పత్రాలను సేకరించడం ద్వారా పీహెచ్‌సీ స్థాయిలో ఎండీఆర్ లేదా సీడీఆర్ కోసం సమగ్ర సమీక్ష నిర్వహించబడాలని తెలిపారు. సమీక్షలో భాగంగా పాముకాటు, కుక్క కాటు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సహాయం కోసం సూచించే పోస్టర్‌ను విడుదల చేశారు. సమీక్షా సమావేశంలో జిల్లాలోని పీహెచ్‌సీ మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సెషన్స్ జడ్జిని కలసిన ఎస్పి

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్23,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫిని బుధవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబందించిన శాఖపరమైన అంశాలపై చర్చించారు. ఎస్పి వెంట రూరల్ సిఐ సర్వయ్య, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై జీనాథ్‌కుమార్, కోర్టు డ్యూటి అధికారులు పాల్గొన్నారు.



## సొలం వారి కుంటలో మట్టిదొంగలు

**-మీడియా ముసుగులో మట్టి అక్రమ రవాణా**

**-అక్రమార్కులు లక్షలు గడిస్తున్నా అధికారుల మౌనం**

**-మట్టి అక్రమ తొలకాల్లో అధికారుల వాటా ఎంత..?**

*బయ్యారం,ఏప్రిల్23,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా కొంతమంది మీడియా ముసుగు వేసుకొని జెసిబిల సహాయంతో సొంత ట్రాక్టర్‌లతో యదేచ్ఛగా మట్టి, ఇసుక దందా కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి తొవ్వకాలపై ప్రశ్నించే వారిపైనే దాడులకు ఉసిగొలుపుతూ గత కొన్నిరోజులుగా స్థానికుల్లో భయభ్రాంతులు సృష్టిస్తూ మాకు అడ్డు ఎవరూ లేరని, ప్రశ్నించే వారే లేరని అధికారుల అండదండలో వారికి పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల అండదండలతో ఈ తతంగం అంతా జరుగుతుందా అనే చర్చ జరుగుతుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని బయ్యారం రెవెన్యూ పరిధిలో సొలెంవారి కుంటలో గత కొన్ని రోజులుగా మట్టిని జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తూ గృహ వినియోగదారలుకు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్థలాలకు అక్రమంగా మట్టి తొలకాలు చేపట్టి లక్షలు గడిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా వారిపై చర్యలు తీసుకుంటే తర్వాత మాకు ఏమైనా ఇబ్బంది జరుగుతుందోనని భయపడుతుండొచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. మీడియాను అడ్డుపెట్టుకొని మట్టిని అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు ఉండడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దొంగలను కట్టడి చేసి మట్టి తొలకాలు చేసిన వాహనాలను సీజ్‌చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

**-తహశీల్దారు విజయ వివరణ:** మట్టి తొలకాలపై తహశీల్దారు విజయను వివరణ కోరగా మండలంలో ఎవరికి ఎలాంటి మట్టితొలకాలకు అనుమతి ఇవ్వలేదని, ఎవరైనా మట్టి అక్రమంగా మట్టి తొలకాలకు పాల్పడితే మా దృష్టికి తీసుకరావాలన్నారు. మట్టితొలకాలకు పాల్పడ్డవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై రెవెన్యూ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయం

గార్ల, ఏప్రిల్23 ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధిలో విశ్రాంత ఎంఈఓ గుడి రాప్రసాద్, తమవంతు భాగస్వామ్యం నిర్వర్తించి కృషిచేయడం అబినందనీయని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ గుడి రాంప్రసాద్, విద్యాశాఖ ప్రముఖులు ఎడ్ల అప్పయ్య,లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పీజి హెచ్‌ఎంగా, మండల ఎంఈఓగా పనిచేసిన కాలంలో దాతలను ప్రోత్సహించి పాఠశాలలో మినిఆడిటోరియం నిర్మాణానికి ఎంతగానో కృషి చేశారని, విద్యాశ్రాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విశ్రాంత ఎంఈఓ రాంప్రసాద్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగాఉన్న ఉపాద్యాయ పోస్టులను భర్తిచేసి విద్యావ్యవస్థకు ప్రస్తుత ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పాఠశాల అభివృద్దిలో భాగంగా విద్యార్థుల సంక్యను పెంచాలని అందుకు గ్రామాలలో,మండల కేంద్రంలో గడగడపకు కలిసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చేర్పించుటలో తమవంతు కృషి చేయాలని, ప్రతియేటా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి నూరుశాతం ఉత్తీర్ణత శాతం సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిచైర్మన్ సల్మా, పాఠశాల ఉపాద్యాయులు మాటేటి వెంకటేశ్వరరావు, సురేందర్‌రెడ్డి, మంజుల, వెంకటరెడ్డి, నరసింహస్వామి, అబ్దుల్లా, మంగయ్య, రజిని, అశ్విని, లావణ్య, తదితరులున్నారు.

## మృతదేహానికి నివాళ్లర్పించిన పిసిసి సభ్యులు

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



నెక్కొండ పట్టణానికి చెందిన లెక్కల వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతిపట్ల సంతాపం తెలిపి ఆత్మకు శాంతి చేకూరాలని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండమ ఆర్కెట్ డైరెక్టర్లు, రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెర రమేష్‌యాదవ్, చల్లా పాపిరెడ్డి, రావుల తిరుపతిరెడ్డి, రామరపు రాము, తదితరులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## పాఠశాలలో తల్లిదండ్రుల విద్యార్థుల ప్రగతి సమావేశం

తరిగొప్పుల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బత్తుల వీరస్వామి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని, చెరువులు, కుంటలకు ఈతకు వెళ్ళనీయకూడదని, దాదాపుగా ఇంట్లోనే ఉండే విధంగా బొమ్మలు, చిత్రలేఖనాలు వేసేందుకు, మంచి పుస్తకాలను చదివేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, పెద్దన్న తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నారక్కపేటలో బడిబాట కార్యక్రమం

నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త




మండలంలోని నారక్కపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యందు అనుభవజ్ఞులైన నిష్టాతులైన ఉపాధ్యాయులు ఉన్నారు. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం చాలా మంది విద్యార్థులు, గురుకుల పాఠశాలలకు, నవోదయ పాఠశాలలకు ఎంపిక కావడం జరుగుతుందని కావున ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చి వారికి మంచి భవిష్యత్తు కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, ఉపాధ్యాయులు సౌందర్య, కుమార్, వేణుగోపాల్, శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- సీడీపీవో రమాదేవి**

నర్మెట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ రమాదేవి అన్నారు. పోషణ పక్వాడ పక్షంలో భాగంగా కన్నెబోయిన గూడెం మినీ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడీపీవో మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులకు పలు సూచనలు చేశారు . బిడ్డ జన్మించిన గంటలోపు ముర్రుపాలు అందించాలని, ఆకుకూరలు, పాలు, పప్పు, దినుసులు గుడ్లు, చిరుధాన్యాలు నిత్యం ఆహారంలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. గర్భిణీలు, పిల్లల తల్లులు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు చిన్నారులకు అన్నప్రాసనలు, ఐదు సంవత్సరాలు నిండిన వారికి గ్రాడ్యుయేషన్ డే సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో శక్తి జిల్లా కోఆర్డినేటర్ శారద, ఎంఈఓ ఐలయ్య, వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కిరణ్, జిపి ప్రత్యేక అధికారి సుకన్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.సునీతాదేవి, హెచ్‌ఎస్‌లు భాగ్య పద్మ, ఏఎన్ఎం అమృత కార్యదర్శి అనిల్‌రెడ్డి, అంగన్వాడీలు, ఆశలు బాలింతలు పిల్లల తల్లులు. గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని రాంచంద్రాగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మల్లికార్జునస్వామి, శ్రీ మండలేశ్వర స్వామి ఆలయాల భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఉరి తీయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

గణపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



జమ్ము కాశ్మీర్ పహల్గం లో అమర్నాథ్ యాత్రికులపై దాడి చేసి చంపి, గాయపరిచిన ఉగ్రవాదులను ఉరితీయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కూర నవీన్ రావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిజెపి పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధంతోపాటు యాత్రికుల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాలల రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, పూర్ణచందర్, చెలుమల్ల ప్రవీణ్, సోమ దామోదర్, జన్నె పవన్, హరిలాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన జేసీ వేణుగోపాల్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :

మణుగూరు మండలంలో బుధవారం జేసీ వేణుగోపాల్‌రావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని లంకమల్లారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను. ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నమూనాను పరిశీలించారు. తహాసీల్దార్ వి. రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేత

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్23 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా స్థానిక జీఎం కార్యాలయంలో బుధవారం కారుణ్యనియమాకాల్లో భాగంగా ఇటీవల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన ఇద్దరు మహిళా అభ్యర్థులకు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా కారుణ్య నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం (ఐఈడీ) కె.వెంకట్‌రావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఏరియా అధికారులు కె.శ్రీనివాస్, వి.రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో ఎన్నో సమస్యలు

**- సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 23 :

ప్రజలు అనేక గ్రామాల్లో మంచి నీళ్ల కోసం ఇబ్బందులు పడుతన్నారని, సీపీఎం ఇంటింటి సర్వేలో ఎన్నో సమస్యలుప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని ఆ పార్టీ మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం, కోటకట్ట, కమలాపురం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో పాల్గొని మాట్లాడారు. మంచి నీటీ సమస్యతో పాటు అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు. విద్యుత్ దీపాలు వంటి ఎన్నో రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదోర్కొంటున్నారని అన్నారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నైనారపు నాగేశ్వరరావు, నాగేష్, దుర్గయ్య, సురేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

